తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
22 ఆగస్టు 2026

## సీనియర్ రెసిడెంట్
# పోస్టుల భర్తీకి వాక్-ఇన్ ఇంటర్వ్యూ

- **ఈ నెల 25న ఉదయం 11 గంటలకు వాక్-ఇన్ ఇంటర్వ్యూ.**
- **జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 21(జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న 09 సీనియర్ రెసిడెంట్ పోస్టులను గౌరవ వేతనం పద్ధతిలో భర్తీ చేయడానికి అర్హత కలిగిన వైద్య అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు 25-08-2026 ఉదయం 11:00 గంటలకు గద్వాలలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో నిర్వహించే వాక్-ఇన్ ఇంటర్వ్యూకు హాజరుకావాలని సూచించారు.
ఈ పోస్టుల్లో ఫోరెన్సిక్ మెడిసిన్ - 1, కమ్యూనిటీ మెడిసిన్ - 1, జనరల్ మెడిసిన్ - 2, డీవీఎల్ - 1, పీడియాట్రిక్స్ - 1, ఆర్థోపెడిక్స్ - 1, అనస్థీషియా - 2 చొప్పున మొత్తం 09 సీనియర్ రెసిడెంట్ పోస్టులు ఉన్నాయని తెలిపారు.అర్హత కలిగిన అభ్యర్థులు నిర్ణీత తేదీ, సమయానికి అవసరమైన ధ్రువపత్రాలతో ఇంటర్వ్యూకు హాజరుకావాలని సూచించారు. దరఖాస్తు పత్రం, విద్యార్హతలు, ఎంపిక విధానం, నిబంధనలు, ఇతర పూర్తి వివరాలను జోగులాంబ గద్వాల జిల్లా అధికారిక వెబ్‌సైట్ www.gadwal.telangana.gov.in ద్వారా తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# కొత్త రేషన్ కార్డులు అందించిన ఘనత కాంగ్రెస్‌దే

- **కౌన్సిలర్ అల్కూరి పావని**



**మక్తల్, ఆగస్టు 21 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికీ నూతన రేషన్ కార్డులను అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని మక్తల్ మున్సిపాలిటీ 16వ వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని అన్నారు. శుక్రవారం వార్డు పరిధిలోని స్థానిక రేషన్ దుకాణం వద్ద సుమారు 300 మంది లబ్ధిదారులకు ఆమె స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.

మిగతా 2లో..

## గుంజేట్టి రైతులను..
# వేధిస్తున్న కరెంటు కష్టాలు..!



- **నిర్లక్ష్య ధోరణిలో విద్యుత్ అధికారులు**
- **నేరుగా రైతులే ట్రాన్స్ ఫార్మర్‌కు మరమ్మత్తులు**



**న్యాల్‌కల్, ఆగస్టు 21 (జనంసాక్షి):** ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో నెలకొన్న తీవ్ర వర్షాభావంతో రైతులు అల్లాడిపోతున్నారు. రూ: లక్షలు, వేలు వెచ్చించి సాగుచేసిన చెర కు, పత్తి, తదితర పంటలకు సరిపడా వర్షా లు లేక పంటల ఎదుగుదల, దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపే పరిస్థితి నెలకొంది. ఓ వైపు వర్షాభావంతో కష్టాల పాలవుతుంటే.. మరోవైపు కరెంటు కష్టాలతో సతమతం అవుతున్నారు. స్థానిక రైతాంగం పలుమార్లు విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి మొరపెట్టుకున్న కరెంటు కష్టాలు తీరడం లేదని బాధ్యత రైతాంగం వాపోతున్నారు. విద్యుత్ శాఖాధికారుల అలసత్వంతో.. కరెంటు కష్టాలలో ఓల్టేజీ సమస్యలతో సతమతమవుతున్న మండలం లోని గుంజేటి గ్రామ రైతుల కష్టాలపై "జనం సాక్షి" ప్రత్యేక కథనం..

**ఆరు నెలలుగా కరెంటు కష్టాలు......**

గుంజేటి గ్రామానికి చెందిన రైతులు దాదాపు 80 శాతం మేర వ్యవసాయం, వ్యవసాయ ఆధారిత పనుల పైనే ఆధారపడి దశాబ్దాల కాలంగా జీవనం కొనసాగిస్తుంటారు. ప్రధానంగా చెరకు, పత్తి, సోయా, కంది, తదితర పప్పు దినుసుల పంటలతో పాటు వివిధ రకాల కూరగాయలను సాగుచేస్తూ.. ఉపాధి అవకాశాలను సమకూర్చుకుంటూ జీవనం సాగిస్తుంటారు. గ్రామానికి అతి సమీపం లోనే బీదర్ పట్టణం, న్యాల్‌కల్, హద్నూర్, గంగువార్ కూరగాయల మార్కెట్‌ల సౌకర్యం ఉండడంతో సాగుచేసిన కూర కాయలను విక్రయించేందుకు వస్తుంటారు. ఐతే వర్షాభావానికి తోడు కరెంటు కష్టాలు వెంటాడుతుండడంతో గత ఆరు నెలలుగా రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గత పది రోజులుగా కరెంటు కష్టాలు మరి తీవ్రంగా నెలకొన్నాయి. విద్యుత్ శాఖాధికారులకు పలుమార్లు విన్నవించిన సమస్య పరిష్కారం నోచుకోకపోవడంతో రైతులే నేరుగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను మరమ్మత్తులు చేసుకోవలసిన పరిస్థితి నెలకొంది. ప్రధానంగా హుసెల్లి రోడ్డు,1వ ట్రాన్స్ ఫార్మర్ తో దాదాపు 30 మంది రైతులు, దాదాపు170 ఎకరాలకు పైగా వివిధ రకాల పంటలను బోరు, బావుల నీటితో పంటలను సాగు చేస్తుంటారు. తరచుగా ట్రాన్స్ ఫార్మర్ మరమ్మత్తులకు నోచుకోవడం, లో ఓల్టేజీ సమస్యలు నెలకొనడంతో రైతులు సాగుచేసిన పంటలపై తీవ్రనష్టం వాటిల్లె ప్రమాదం నెలకొంది. లో ఓల్టేజీ సమస్యతో గ్రామంలోని దాదాపు 250 కుటుంబాలకు పైగా త్రాగునీటి సమస్య నెలకొంది. సంబంధిత విద్యుత్ అధికారులు వెంటనే కరెంటు కష్టాలలో ఓల్టేజీ సమస్యలను పరిష్కరించాలని బాధిత రైతులు, త్రాగు నీటి ఎద్దడితో ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు కోరుతున్నారు.

**కరెంటు కష్టాలతో చెరుకు సాగు దిగుబడిపై ప్రభావం...**
**- దూడ విజయ్ కుమార్ రైతు, గుంజేట్టి**

ఈ ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో దాదాపు ఏడున్నర ఎకరాల్లో రూ: లక్షలు వెచ్చించి చెరకు పంటను సాగుచేశాను. గత ఆరు మాసాలుగా కరెంటు కష్టాలలో ఓల్టేజీ సమస్యలతో పంటసాగు, దిగు బడిపై ప్రభావం నెలకొనె పరిస్థితి నెలకొంది. బోరుబావిలో పుష్క లంగా మీరున్న.. విద్యుత్ సమస్య కారణంగా పంటకు నీటిని అందించలేక పోతున్నాం. విద్యుత్ అధికారులకు పలుమార్లు మొరపెట్టుకున్న ఫలితం లేకుండా పోయింది.

**త్వరలో కరెంటు కష్టాలు లేకుండా చేస్తాం: మండల విద్యుత్ అధికారి అర్జున్...**

గుంజేట్టి గ్రామంలోని రైతులకు కరెంటు కష్టాలలో ఓల్టేజీ సమస్యలు ఉత్పన్నమైనట్లు గుర్తించాం. క్షేత్రస్థాయిలో పరిశీలించాం. కొత్త ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు, ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు కోసం అవసరమైన నిధుల మంజూరు కోసం ఈ పాటికే ప్రతిపాదనలు పంపాం. మరో మారు విద్యుత్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే కరెంటు కష్టాలు తీర్చేందుకు దృష్టి సారిస్తం.

# నిధులు లేక.. నిలిచిపోయే దిశగా పార్థివ వాహన సేవలు

- **పేద, నిరుపేద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరమైన సేవలు నిలిచిపోయే ప్రమాదం- ప్రభుత్వం తక్షణమే స్పందించాలి**

**నారాయణపేట జిల్లా బ్యూరో ఆగస్టు 21(జనంసాక్షి):** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పేద, నిరుపేద కుటుంబాలకు అత్యంత అవసరమైన పార్థివ వాహన సేవలు నిధుల కొరత కారణంగా ఎప్పుడైనా నిలిచిపోయే పరిస్థితి ఏర్పడిందనే ఆందోళన వ్యక్తమవుతోంది. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వం 2016 లో 50 వాహనాలతో రాష్ట్రవ్యాప్తంగా వివిధ ఆసుపత్రుల్లో మృతి చెందిన పేద, నిరుపేద కుటుంబాలకు చెందిన వారి పార్థివ (మృతదేహాలను) దేహాలను ఉచితంగా స్వగ్రామాలకు తరలించేందుకు జీవీకే ఈఎంఆర్ఐ యాజమాన్యం ఆధ్వర్యంలో పార్థివ వాహన సేవలు నిర్వహించబడుతున్నాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల పరిధిలో ఈ వాహనాలు అందుబాటులో ఉండి, ప్రతిరోజూ సుమారు రెండు పార్థివ దేహాలను వారి స్వగ్రామాలకు తరలిస్తూ బాధిత కుటుంబాలకు విలువైన సేవలు అందిస్తున్నాయి,
అయితే, గత సుమారు రెండేళ్లుగా ప్రభుత్వం నుంచి ఈ సేవల నిర్వహణకు అవసరమైన నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో వాహనాల నిర్వహణపై తీవ్ర ప్రభావం పడుతున్నట్లు తెలుస్తోంది. నిధుల కొరత కారణంగా ఇంధనం, వాహనాల నిర్వహణ, మరమ్మతులు తదితర ఖర్చులను నిర్వహించడం కష్టతరంగా మారుతోంది. దీంతో ఈ అత్యవసర సేవలు ఎప్పుడు నిలిచిపోతాయోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కుటుంబ సభ్యుడిని కోల్పోయిన విషాద సమయంలో పేద కుటుంబాలకు పార్థివ దేహాన్ని స్వగ్రామానికి తరలించడం ఆర్థికంగా భారంగా మారుతుంది. ప్రైవేట్ వాహనాలను




ఆశ్రయించాల్సి వస్తే భారీ మొత్తంలో ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉంటుంది. ఇలాంటి క్లిష్ట సమయంలో ప్రభుత్వ పార్థివ వాహన సేవలు పేద, నిరుపేద కుటుంబాలకు ఎంతో అండగా నిలుస్తున్నాయి,

**ప్రభుత్వం తక్షణమే స్పందించాలి...**

ప్రజలకు అత్యంత అవసరమైన ఈ సేవలు ఎట్టి పరిస్థితుల్లోనూ నిలిచిపోకుండా ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. పార్థివ వాహనాల నిర్వహణకు అవసరమైన పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయడంతో పాటు, భవిష్యత్తులో ఈ సేవలు నిరంతరాయంగా కొనసాగేందుకు ప్రత్యేక నిధులను కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.పేద, నిరుపేద కుటుంబాలకు చివరి ప్రయాణంలో ఆర్థిక భరోసా కల్పిస్తున్న పార్థివ వాహన సేవలను ప్రభుత్వం నిరంతరాయంగా కొనసాగించేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## జోగులాంబ రైల్వే స్టేషన్‌కు
# దివ్యమైన శోభ భక్తులకు ఇక రాజ సౌకర్యం

- **ఆలయ శిల్పక్కలతో మెరిసిపోతున్న అల్లంపూర్ రోడ్ స్టేషన్**
- **శ్రీబాలబ్రహ్మేశ్వర జోగులాంబ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పూర్తి**



**గద్వాల, ఆగస్టు 20 (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అలంపూర్ రోడ్డు రైల్వే స్టేషన్ కు కొత్త శోభ సంతరించుకుంది. హైదరాబాద్ డివిజన్ పరిధిలోని శ్రీబాలబ్రహ్మేశ్వర జోగులాంబ రైల్వే స్టేషన్ పునరుద్ధరణపనులను రూ. 6.07 కోట్ల వ్యయంతో అధికారులు నూతన హంగులతో పూర్తి చేశారు.అమృత్ భారత్ పథకం కింద చేపట్టిన ఈ పనుల్లో భాగంగా స్టేషన్ ముఖద్వారాన్ని ఆలయ శిల్పకళ ఉట్టిపడేలా తీర్చిదిద్దారు. ప్రయాణికుల కోసం అత్యాధునిక వెయిటింగ్ హాల్స్, ఎల్ఈడీ లైటింగ్, కొత్త టికెట్ కౌంటర్లు, మెరుగైన ప్లాట్‌ఫామ్ షెల్టర్లు అందుబాటులోకి తెచ్చారు.మహిళా, పురుషులకు ప్రత్యేక మరుగుదొడ్లు, తాగునీటి వసతి, దివ్యాంగుల కోసం ర్యాంపులు, లిఫ్ట్ సౌకర్యం కల్పించారు.
భద్రత కోసం సీసీ కెమెరాలు, అధునాతన ప్రకటన వ్యవస్థను ఏర్పాటు చేశారు.ఈ ఆధునికీకరణతో జోగులాంబ ఆలయానికి వచ్చే భక్తులకు, గద్వాల ప్రజలకు ప్రయాణం మరింత సౌకర్యవంతంగా మారనుంది. నూతన వసతులు అందుబాటులోకి రావడంతో భక్తులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.త్వరలోనే ఈ స్టేషన్ ను ప్రధాని వర్చువల్ విధానంలో ప్రారంభించే అవకాశం ఉందని రైల్వే అధికారులు తెలిపారు.

# మనోహరాబాద్‌లో అద్దె భవనాలే దిక్కు... కానరాని అభివృద్ధి

• మనోహరాబాద్‌లో ఇంకా అద్దె భవనాల్లో సర్కార్ సేవలు • అద్దె భవనంలో పోలీస్ స్టేషన్ • ప్రభుత్వ పాఠశాలలో తాసిల్దార్ కార్యాలయం • దశాబ్ద కాలం గడిచిన సర్కార్ భవనాలకు మోక్షం ఎప్పుడో ? • రైతు వేదిక నుండి పాలన సాగిస్తున్న ఎంపీడీవో యంత్రాంగం • బడా నేతలు ఉన్న అభివృద్ధికి నోచుకోని దుస్థితి • అధికార పార్టీ నేతలకు ప్రభుత్వ యంత్రాంగానికి నిర్లక్ష్యం ఎందుకు? • అరకొర వసతులతో కార్యకలాపాలు • ప్రభుత్వాలు మారిన నూతన భవనాల పై ఆసక్తి చూపని సర్కార్ • ఇప్పటికీ పలు ప్రభుత్వ ఆఫీసులకు వసతి లేదు • మండలంలో సమీకృత భవనాల ఊసేత్తిని సర్కారూ • ప్రతిపాదనలు కాగితాలకే పరిమితం • ఇండస్ట్రియల్ పార్కుగా వృద్ధి ప్రభుత్వ భవనాల కోసం కలిసిరాని కాలం • గత ప్రభుత్వంలో సామూహిక భవనాలకు శంకుస్థాపన

**మనోహబాద్, ఆగస్టు 22 (జనంసాక్షి):** మెదక్ జిల్లాకు చెందిన మనోరహాబాద్ 2016 అక్టోబర్ 11న నూతన మండలంలో ఏర్పడి దశాబ్ద కాలం గడుస్తున్నప్పటికీ మండల కేంద్రంలో అద్దె భవనాలే దిక్కు మండల కేంద్రంలో కానరాని అభి వృద్ధి ఇంకా అద్దె భవనాల్లో సర్కార్ సేవలందిస్తుంది మారుమూల మండలాలు గణనీయంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు నోచుకోలేని పరిస్థితి గత కొన్ని సంవత్సరాలుగా అద్దె భవనంలోనే పోలీస్ స్టేషన్ సేవలను అందిస్తుంది. ఇండస్ట్రియల్ పార్కుగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ మండలం పారిశ్రామిక రంగంలో దూసుకుపోతున్నప్పటికీ మండల అభివృద్ధి మాత్రం కుంటూపడుతుంది గత ఆరు నెలల క్రితం వరకు అద్దె భవనంలో సేవలు కొనసాగించిన ఎంపీడీవో యంత్రాంగం ప్రస్తుతం రైతు వేదిక నుండి నేరుగా సేవలను అందిస్తుంది. ప్రభుత్వ పాఠశాలలో తాసిల్దార్ కార్యాలయ సేవలను కొన్ని సంవత్సరాలుగా అందిస్తుంది దశాబ్ద కాలం గడిచిన సర్కార్ భవనాలకు మోక్షం ఎప్పుడో? మండలంలో బడా బడా నేతలు ఉన్న అభివృద్ధికి నోచుకోలేని దుస్థితి అధికార పార్టీ నేతలకు ప్రభుత్వ యంత్రాంగానికి నిర్లక్ష్యం ఎందుకు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అరకొర వసతులతో కార్యకలాపాలు











కొనసాగిస్తున్నారు ప్రభుత్వాలు మారిన సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ నూతన భవనాలపై ఆసక్తి చూపని ప్రజా సర్కార్ ఇప్పటికీ పలు ప్రభుత్వ ఆఫీసులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కరువు మండలంలో సమీకృత భవనాల ఉసెత్తని ప్రజా సర్కార్ ప్రతిపాదనలు కాగితాలకే పరిమితం అవుతున్నాయని వాపోతున్నారు. గత ప్రభుత్వంలో సామూహిక భవనాలకు శంకుస్థాపన చేసినప్పటికీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే కొలిక్కిరాని పరిస్థితులు ఇకనైనా నాయకులు ప్రభుత్వ యంత్రాంగం రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి ప్రజా కార్యాలయాలను ఏర్పాటు చేసి సేవలను అందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## మట్టి రోడ్డు తలపిస్తున్న మాదారం

• ఆర్ అండ్ బి రోడ్డు మరమ్మతులను తక్షణమే చేపట్టాలి

**జిన్నారం, ఆగస్టు 22 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మాదారం ఆర్ అండ్ బి రహదారిపై తీవ్రంగా గుంతలు పడటంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గడ్డపోతారం మున్సిపల్ వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, స్థానిక కౌన్సిలర్లతో కలిసి ఆర్ అండ్ బి మున్సిపల్ అధికారులతో మాట్లాడారు. ప్రమాదాలు జరగకుండా వెంటనే రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభించాలని అధికారులను కోరారు. దీనిపై స్పందించిన అధికారులు త్వరలోనే మరమ్మతులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మల్లేష్ ముదిరాజ్, నవీన్, స్వాతి గణేష్ మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## చలో ఎల్‌బీ స్టేడియం



**సదాశివపేట, ఆగస్టు 21(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సీపీఎస్ (నూతన పెన్షన్ విధానం)ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని 2.60 లక్షల మంది సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు ఈ నెల 23 ఆదివారం నాడు హైదరాబాద్‌లోని లాల్‌బహదూర్ స్టేడియంలో 'సింహ గర్జన' నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లాకు చెం దిన ఉద్యోగ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

## కోహెడలో ఘనంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**కోహెడ, ఆగస్టు 21 (జనంసాక్షి):** కొహెడ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ తహసీల్దార్ నవీన్ కుమార్, స్థానిక సర్పంచ్ బందేల సుజాత - బాలకిషన్ చేతుల మీదుగా లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా పౌర సరఫరాల సేవలు మరింత పారదర్శకంగా, వేగవంతంగా అందుతాయని తెలిపారు. సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు త్వరితగతిన చేరవేయడము కోసం స్మార్ట్‌కార్డులు ఉపయోగపడుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేందర్, వార్డు సభ్యులు, రెవెన్యూ సిబ్బంది, గ్రామప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్డులు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.

## సీతారాం తండలో ఉచిత వైద్య శిబిరం

• బీపీ, షుగర్‌తో పాటు కంటి పరీక్షలు నిర్వహించిన మల్లారెడ్డి హాస్పిటల్ సిబ్బంది
• గ్రామ సర్పంచ్ కమీలి మోహన్ సింగ్ ఆధ్వర్యంలో



**కొల్చారం, ఆగస్టు 21 (జనంసాక్షి):** కొల్చారం మండలం సీతారాం తండ గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ కమిలి మోహన్ సింగ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరంలో మల్లారెడ్డి హాస్పిటల్ సిబ్బంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్ పరీక్షలతో పాటు కంటి పరీక్షలు నిర్వహించి, ఆరోగ్యంపై ప్రజలకు పలు సూచనలు చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సునీత శివ, వార్డు సభ్యులు లలిత, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వరలక్ష్మి వ్రతాలు



**శివ్వంపేట, ఆగస్ట్ 21 (జనంసాక్షి):** శ్రావణమాసం వరలక్ష్మి వ్రత పండు గను పురస్కరించుకొని మండల పరిధిలోని వివిధ గ్రామాలతో పాటు మండల కేంద్రమైన శివ్వంపేటలో ప్రజలందరూ శుక్రవారం ఘనంగా వరలక్ష్మి వ్రతాలను ఆచరించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న అమ్మవారి దేవాలయాల్లో భక్తులు అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగానే శివ్వంపేటలోని సంతోషి మాత దేవాలయంలో మహిళలు అమ్మవారి నీ దర్శించుకొని వివిధ రకాల పండ్లు, పుష్పాలతో అమ్మవారిని అలంకరించి, ఒడిబియ్యం పోసి పూజలు చేశారు. అతర్వాత మహిళలు ఒకరికొకరు పసుపు, కుంకుమ, గందాలతో వాయినాలు అంది ఇచ్చి, పుచ్చుకున్నారు. వారలివమ్మా తల్లి అంటూ వర లక్ష్మి మాతకు నోములు నోసీ వారి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్య క్రమంలో ఆలయ పూజారి శాస్త్రుల దేవాదత్తు శర్మ, శ్రీ హర్షశర్మలతో పాటు మహిళలు ఉన్నారు.

## కొత్త రేషన్ కార్డులు అందించిన ఘనత కాంగ్రెస్‌దే

**ఈ సందర్భంగా కౌన్సిలర్ పావని మాట్లాడుతూ...** పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, అర్హులందరికీ పారదర్శకంగా కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసిందన్నారు. గతంలో గ్రామీణ ప్రజలు రేషన్ సరుకుల కోసం పక్క గ్రామాలకు వెళ్లాల్సి వచ్చేదని, అయితే మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవ తీసుకుని స్థానికంగానే రేషన్ తీసుకునేలా సదుపాయం కల్పించారని గుర్తుచేశారు. దీంతో ప్రజలకు వ్యయప్రయాసలు తప్పాయని పేర్కొన్నారు. గత పాలకులకు ఇలాంటి ఆలోచన ఎందుకు రాలేదని ఆమె ప్రశ్నించారు. మంత్రి వాకిటి శ్రీహరి ఏడాది పొడవునా ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటున్నారని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు వల్లంపల్లి లక్ష్మణ్, రామ్‌నారాయణ, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు అల్మూరి రవికుమార్, నాయకులు గురురాజ్, అన్నంపల్లి రమేష్, వినయ్, వల్లంపల్లి రవికుమార్, బుగ్గన, రేషన్ డీలర్ అక్కల మహాదేవమ్మతో పాటు స్థానిక వార్డు ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బడుగులకే రాజ్యాధికారం కావాలి

• శివ్వంపేటలో జెండా ఆవిష్కరణ
• టిఆర్పి రాష్ట్ర అధ్యక్షులు: ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



**శివ్వంపేట, ఆగస్ట్ 21 (జనంసాక్షి):** బడుగు బలహీన వర్గాల ప్రజలకే రాజ్యాధికారం కావాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు తీర్మాను మల్లన్న పేర్కొన్నారు. మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం అయిన మండల కేంద్రమైన శివంపేటలో స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన టిఆర్పి జెండా దిమ్మపై పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సాముపార్జన జరిగినప్పటి నుంచి నేటి వరకు, బడుగులు రాజ్యాధికారానికి నోచుకోవడం లేదన్నారు. అందులో ముఖ్యంగా బీసీలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా వెనుకబాటుతనానికి గురయ్యారని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి ఇప్పటికైనా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బడుగులు ఏకం కావలసిన సమయం ఆసన్నమైనదన్నారు. నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కుల పిచ్చి, డబ్బు పిచ్చి, తమ్ముళ్ల పిచ్చి తప్ప రాష్ట్ర ప్రయోజనం గానీ రాష్ట్ర అభివృద్ధిపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదని తీన్మార్ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కాంలే గారి సురేష్ తదితరులు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

## ఘనంగా వరలక్ష్మీ వ్రతం నిర్వహించిన మహిళలు



**రాజాపూర్, ఆగస్టు 21(జనంసాక్షీ):** మండల కేంద్రంలో గల హనుమాన్ దేవాలయంలో, రంగారెడ్డి గూడ, లక్ష్మీ నారాయణ దేవాలయంలో, మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోని వివిధ దేవాలయాల్లో శుక్రవారం మహిళలు భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. మహిళలు ప్రత్యేక పూజా సామగ్రితో అమ్మవారిని అలంకరించి, సామూహికంగా పూజలు, వ్రత కార్యక్రమాలు నిర్వహించారు. కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఐశ్వర్యం కలగాలని వరలక్ష్మీ అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

## బీడీ కార్మికులకు జీవన భృతి అమలు చేయాలి

• సీపీఐ ధూళ్మిట్ట మండల కన్వీనర్ వలబోజు



**చేర్యాల, ఆగస్టు 21 (జనంసాక్షి):** బీడీ కార్మికులు జీవన భృతి అమలు చేయాలని సీపీఐ ధూళ్మిట్ట మండల కన్వీనర్ వలబోజు నర్సింహా చారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికలలో బీడీకార్మికులకు జీవన భృతి 2016 నుండి రూ. 4000 పెంచుతామన్నా హామీలను అమలు చేయాలని కోరారు. బీడీ పరిశ్రమలో పనిచేస్తు ప్రావిడెంట్ ఫండ్ పీఎఫ్ నెంబర్ కలిగిన కార్మికులందరికీ జీవన భృతి ఆసరా పెన్షన్ అందించాలని, అమ్మకాలు తగ్గిపోయి పని దినాలు తగ్గి ఆర్థిక ఇబంధులు ఎదురుకొంటున్న సమయంలో కార్మికులు స్థితిగతులపై అనేక రకాల పోరాటంల ఫలితంగా బీడీ కార్మికులకు జీవన భృతి ఆసరా పెన్షన్ కింద 2016 రూపాయలు ప్రతి కార్మికులకు అందించాలి. 2014 సంవత్సరాలనుండి పీఎఫ్ గుర్తిపు కార్డు పొందినవారు ఉన్నరు. కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత పథకం కింద 2016 నుండి 4000 రూపాయలు వరకు ఇస్తామని ప్రకటించారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు దాటినా అమలు పరచలేదన్నారు. ఆగస్టు 30తారీకు వరకు అమలు చేయకపోతే మంత్రులను, ఎమ్మెల్యేల క్యాంపులను ముట్టడిస్తామని హెచ్చరించారు.

## ఈ నెల 27న ఉచిత కంటి శస్త్రచికిత్స శిబిరం

**తెలకపల్లి, ఆగస్టు 21 (జనంసాక్షి):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో 50 ఏళ్లు దాటిన వారికి ఉచిత కంటి శస్త్రచికిత్స శిబిరాన్ని ఈ నెల 27న నాగర్‌కర్నూల్ పాత కలెక్టరేట్‌లో నిర్వహించనున్నట్లు ఆప్తాల్మిక్ ఆఫీసర్ కొత్త బాలాజీ శుక్రవారం తెలిపారు. ఉదయం 9 నుంచి 11 గంటల వరకు శిబిరం జరుగుతుందని పేర్కొన్నారు. శస్త్రచికిత్స అవసరమైన వారిని ప్రత్యేక అంబులెన్స్‌లో మహబూబ్‌నగర్ ఎనుగొండలోని లయన్ రామ్‌రెడ్డి కంటి ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తామని తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం ఈ నెల 29న ఉదయం నాగర్‌కర్నూల్ పాత కలెక్టరేట్ వద్దకు తిరిగి తీసుకువచ్చి విడిచిపెడతామని చెప్పారు. శిబిరానికి వచ్చే వారు ఆధార్, రేషన్ కార్డులతో పాటు బీపీ, షుగర్ పరీక్షల నివేదికలు, కుటుంబ సభ్యుల ఫోన్ నంబర్ వెంట తీసుకురావాలని సూచించారు. ఇతర వివరాలకు 9440876556, 7386940480 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

## గురువును చంపితే విద్యనే చచ్చిపోతుంది..

• రూపారెడ్డి హత్యపై గద్వాలలో టీచర్ల కన్నీటి ర్యాలీ



**గద్వాల, ఆగస్టు 20 (జనంసాక్షి):** నల్లబోర్డు ముందు నిలబడి అక్షరాలు దిద్దే గురువు నెత్తురోడితే, ఆ తరగతి గదిలో విద్యే మూగబోతుంది. నల్గొండ జిల్లాలో ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్ రూపారెడ్డి దారుణ హత్య ఘటనతో రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయ లోకం ఉలిక్కిపడింది. ఆ భయం, ఆ ఆవేదన గద్వాలలో కన్నీటి ర్యాలీగా మారింది. జిల్లా ట్రస్మా ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు, టీచర్లు నల్లబ్యాడ్జీలతో, చేతుల్లో ప్లకార్డులతో జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. "మేము చాక్ పీస్ పట్టుకునే చేతులం.. మాపై కత్తులు ఎందుకు?" అంటూ వారు నినదించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం తమ జీవితాన్ని త్యాగం చేసే గురువులకు రక్షణ లేకపోతే ఎలా? అని ప్రశ్నించారు. ఒక ఉపాధ్యాయుడి హత్య కేవలం ఒక వ్యక్తి హత్య కాదు, అది వందలాది మంది విద్యార్థుల భవిష్యత్తుపై దాడి అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని, ప్రైవేట్ టీచర్లకు రక్షణ కల్పించాలని కోరారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**మాగనూరు, (జనంసాక్షి):** తెలంగాణ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మాగనూరు మండల పరిధిలో ఉన్నటువంటి మాగనూర్, అడవి సత్యారం, అమ్మపల్లి, కొల్పూర్, మరియు మండలంలోని అన్ని గ్రామాలకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా గ్రామపంచాయతీ పూర్తి సహకారం అందిస్తుందని వివిధ గ్రామాల సర్పంచ్ లు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శివరాం రెడ్డి, జిల్లా సెక్రెటరీ ఆనంద్ గౌడ్, ఎమ్మార్వో రహమత్, ఆర్ ఐ సుధాకర్ రెడ్డి, సర్పంచులు ముద్దు రాములు, ఆనందమ్మ, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు, జయనంద రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ శంకర్ లింగం, జిపిఓ శంకర్, పంచాయతీ సెక్రెటరీ ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

## బి.సి. మహిళలకు 'ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్' పథకం



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 21(జనంసాక్షి):** బి.సి.మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి, వారి ఆర్థిక సాధికారతను పెంపొందించేందుకు తెలంగాణ ప్రభుత్వం 'ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్' పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి విష్ణు నందన్ తెలిపారు. ఈ పథకం ద్వారా అర్హులైన బీసీ మహిళలకు కుట్టు మిషన్లు అందించి, ఇంటి వద్దనే కుట్టుపని చేసుకుంటూ స్వయం ఉపాధి పొందేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ఆయన పేర్కొన్నారు. పథకానికి అర్హత కలిగిన బీసీ మహిళల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు.

ఆన్‌లైన్ దరఖాస్తుల నమోదు ప్రక్రియ సెప్టెంబర్ 13 వరకు కొనసాగుతుందని, అర్హులైన బీసీ మహిళలు నిర్దేశిత గడువులోగా తమ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులను tgobmms.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు సమయంలో అవసరమైన వివరాలను సక్రమంగా నమోదు చేసి, నిర్దేశిత గడువులోగా దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన బీసీ మహిళలు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఇంటి వద్దనే స్వయం ఉపాధి పొందడంతో పాటు కుటుంబ ఆదాయాన్ని పెంచుకోవాలని విష్ణు నందన్ కోరారు. పథకానికి సంబంధించిన మరిన్ని వివరాల కోసం మహబూబ్‌నగర్ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

## తీగలపల్లిలో అంగన్‌వాడీ కేంద్రం తనిఖీలో ఎంపీవో





**నవాబుపేట్, ఆగస్టు 21 (జనంసాక్షి):** తీగలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో శుక్రవారం మండల పరిషత్ అధికారి (ఎంపీఓ) తో కలిసి స్థానిక ప్రజాప్రతినిధులు అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో పిల్లలకు అందుతున్న పౌష్టికాహారం, రికార్డులను పరిశీలించి, పలు సూచనలు చేశారు. అనంతరం గ్రామంలో సీజనల్ వ్యాధుల నివారణకై 'డ్రై డే' (పరిశుభ్రత) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇండ్ల పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని పారబోయించి, దోమల వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి (గ్రా), ఉపసర్పంచ్, అంగన్‌వాడీ సిబ్బంది మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు మిషన్లకు దరఖాస్తు చేసుకోండి

• మీసేవ లేదా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుకు అవకాశం

• ఉర్కొండ ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి



**ఉర్కొండ, ఆగస్టు 21 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ వారి ఆదేశాల మేరకు ఉర్కొండ మండలంలోని గ్రామాల బీసీ మహిళలు ఉచిత కుట్టు మిషన్ల కోసం మీసేవ లేదా ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం బీసీ మహిళల స్వయం ఉపాధి, ఆర్థిక అభివృద్ధి కోసం ఉచిత కుట్టు మిషన్ల పథకాన్ని అమలు చేస్తుందని, 100% శాతం సబ్సిడీతో అర్హులైన మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అర్హులైన వారు తమ సమీప మీసేవ కేంద్రం ద్వారా లేదా ఆన్ లైన్ పోర్టల్ ద్వారా ఆగస్టు 15వ తేదీ నుండి సెప్టెంబర్ 15వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**నారాయణపేట, ఆగస్టు 21(జనంసాక్షి):** దివంగత కాంగ్రెస్ నేత చిట్టెం వెంకటేశ్వర్ రెడ్డి గారి జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట 320ఎ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో లయన్ కుంభం శివకుమార్ రెడ్డి, లయన్ డాక్టర్ హరి నారాయణ బట్టడ్, లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్, లయన్ మోహన్ కుమార్ కోన, సెక్రెటరీ, లయన్ రాజేష్ పోలేపల్లి, సీనియర్ లయన్స్ సభ్యులు లయన్ జనార్ధన్, లయన్ సాయినాథ్, అలాగే వారియర్స్ డిఫెన్స్ అకాడమీ ఇన్‌చార్జ్ ,కోచ్ ఎస్. చక్రవర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారియర్స్ డిఫెన్స్ అకాడమీ విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయడంలో తమ వంతు సహకారం అందించారు.

## ప్రైవేటు పాఠశాల ట్రస్మా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



**మాగనూర్, (జనంసాక్షి):** మాగనూరు మండల ప్రైవేట్ పాఠశాలల ట్రస్మా ఆధ్వర్యంలో చేపట్టినటువంటి నిరసన కార్యక్రమం లో భాగంగా నల్గొండ జిల్లా కొండ మల్లేపల్లి గ్రామంలో జరిగినటువంటి నాగార్జున పబ్లిక్ పాఠశాలలో ప్రిన్సిపల్ గా విధులు నిర్వహిస్తున్నటువంటి రూపా రెడ్డి వారిని అదే పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులు హత్య చేయడం పట్ల రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఈరోజు ప్రైవేట్ పాఠశాలలు బంద్ నిర్వహిస్తూ భవిష్యత్తులో ఇలాంటివి మళ్లీ పునరావృతం కాకుండా ఉండాలని ప్రైవేట్ పాఠశాలల టీచర్ల భద్రత చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తాసిల్దార్ కి మెమొరండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్మా ఉమ్మడి మండలాల వైస్ ప్రెసిడెంట్ మధుసూదన్, గౌరవ అధ్యక్షులు ప్రహ్లాద్, ప్రిన్సిపాల్ వెంకటేష్, కృష్ణయ్య, గిరిధర్, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# సకల శుభకరం.. వరలక్ష్మీ వ్రతం!

• జిల్లా వ్యాప్తంగా వైభవంగా వరలక్ష్మీవ్రతాలు



**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 21(జనంసాక్షి):** శ్రావణమాసం అంటేనే పలు శుభాల సమాహారం. శుభకార్యాలకు ఈ మాసం చాలా అనువైనది. అలాంటి శ్రావణంలో రెండవ శుక్రవారం ఆచరించే వరలక్ష్మీ వ్రతం ఎంతో మంగళకరమైంది. ఈ వ్రతాన్ని నిర్వహించడంతో లక్ష్మీదేవి కృప కలిగి ఐశ్వర్యంతో పాటు సకల శుభాలూ కలుగుతాయని, స్త్రీలు దీర్ఘకాలం సుమంగళిగా ఉండేలా దేవతలు దీవిస్తారని పురాణాలు చెబుతున్నాయి. శ్రావణమాసంలో పౌర్ణమి ముందుగా వచ్చే శుక్రవారం రోజున వరలక్ష్మీవ్రతాన్ని ఆచరించాలి. ఆ రోజున వీలుకాకపోతే తరువాత వచ్చే శుక్రవారాల్లో కూడా ఈ వ్రతాన్ని చేయవచ్చునని వేదపండితులు చెబుతున్నారు. జిల్లాలోని సంగారెడ్డి, పటాన్చెరు, అమీన్పూర్, రామచంద్రాపురం, సదాశివపేట, జహీరాబాద్, జోగిపేట్, నారాయణఖేడ్, తదితర ముఖ్య పట్టణాలలోని ఆలయాలలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు శుక్రవారం ఇళ్లలోనే భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. సంస్కృతి, సంప్రదాయాల పరంగా కూడా శ్రావణం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నది. ఈ నెలలో నోములు, వ్రతాలు, పండుగలతో ప్రతి ఇల్లు కూడా కళకళలాడుతూ ఉంటుంది. ప్రతి ఇంట్లో ఒక విధమైన లక్ష్మీకళ ఉట్టి పడుతుంది.

**ఆలయాల వద్ద భక్తుల రద్దీ...**

జిల్లాలోని ఆలయాలు శుక్రవారం వరలక్ష్మీ వ్రతాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. జిల్లాలోని చాలా ఆలయాలలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. వ్రతాలలో మహిళలు పెద్ద సంఖ్యలో హాజరైనా. అన్ని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అనంతరం మహిళలు, భక్తులు అమ్మ వారిని దర్శించుకుని మొక్కులు తెచ్చుకున్నారు.

# ఆటో కార్మికులకు ఉపాధి లేక ఆత్మహత్యలు

• ఇవి ఆత్మహత్యలు కాదు.. ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే



**చేర్యాల, ఆగస్టు 21(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి ఆటో కార్మికులు ఉపాధి కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డు పడేలా చేశారని, ఆటోడ్రైవర్ యూనియన్ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వలన రాష్ట్రంలో 25 మంది ఆటో కార్మికులు ఉపాధి అవకాశాలు లేక ఆత్మహత్య చేసుకున్నారు. ఇవి ఆటో డ్రైవర్లవి ఆత్మహత్యలు కాదు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే.. ఇప్పటికైనా వారి కుటుంబాలకు ఉపాధి నిమిత్తం తక్షణమే ఆర్థిక సాయం కల్పించాలి. ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లకు నెలకు 12 వేల రూపాయల జీవనభృతి కల్పించి, ఎలక్ట్రిక్ ఆటోలు బంద్ చేయాలనే డిమాండ్ తో సిద్దిపేట జిల్లా కలెక్టర్ కి ఈనెల 24న స్వచ్ఛందంగా ఆటోలు బంద్ చేపడుతున్న నేపథ్యంలో వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు చక్రధర్ గౌడ్, ఆకునూరు ఆటో యూనియన్ అధ్యక్షుడు పాల సాయిలు, ఉపాధ్యక్షుడు మల్లమారి నవీన్, సభ్యులు తంగనపల్లి శ్రీనివాస్, మాద మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో
# భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రత వేడుకలు



**చేర్యాల, ఆగస్టు 21(జనంసాక్షి) :** వీరన్నపేట అంగన్వాడీ కేంద్రంలో వరలక్ష్మీ వ్రత వేడుకలను తల్లిదండ్రులు, చిన్నారుల సమక్షంలో అంగన్వాడీ టీచర్ అరుణ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పండుగ విశిష్టతను తెలియజేస్తూ, మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శైలజ శివ శంకర్, ఉపసర్పంచ్ కిరణ్ కుమార్, వార్డు సభ్యులు పద్మ, పిల్లల తల్లిదండ్రులు, అంగన్వాడీ సిబ్బంది, ఆశవర్కర్లు, చిన్నారులు పాల్గొన్నదంతో అంగన్వాడీ కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది.

# లక్ష్మీనగర్‌లో స్టూడెంట్ మృతి



**పాపన్నపేట, ఆగస్టు 21 (జనంసాక్షి):** ఉరి వేసుకుని ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన లక్ష్మీనగర్ గ్రామంలో వెలుగు చూసింది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు .. గ్రామానికి చెందిన వగ్గు రిషిత (14) యూసుఫ్ పేట ఉన్నత పాఠశాలలో ఎనిమిదివ తరగతి చదువుతుంది. తరచూ కడుపు నొప్పితో బాధపడుతూ ఉండగా పలుమార్లు ఆసుపత్రిలలో వైద్యం చేసిన కడుపు నొప్పి తగ్గలేదు. శుక్రవారం ఉదయం తల్లిదండ్రులు కూలీ పనులకు వెళ్లగానే ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఇది గమనించిన కుటుంబీకులు చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు పరిశీలించి మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతురాలి తల్లి సాయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది.

# బిజ్వారంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**మల్దకల్, ఆగస్టు 21 (జనంసాక్షి):** మండల పరిధిలోని బిజ్వారం గ్రామంలో శుక్రవారం డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వై. శైలజ రెడ్డి లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శైలజరెడ్డి మాట్లాడుతూగద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చాపల కర్రెన్న, గ్రామపంచాయతీ కార్యదర్శి బసిరెడ్డి,జీపీఓ రంగన్న, గ్రామ పెద్దలు,నాయకులు, కార్యకర్తలు,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 3న ఎమ్మార్పీఎస్ జిల్లా స్థాయి సదస్సు

• ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు భూమిగారి రాజేందర్



**చేర్యాల, ఆగస్టు 21 (జనంసాక్షి) :** సెప్టెంబర్ 3న జరిగే సిద్దిపేట జిల్లా సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు భూమిగారి రాజేందర్ పిలుపునిచ్చారు. జాతీయ అధ్యక్షులు మేడి పాపన్న, రాష్ట్ర అధ్యక్షులు కేదాసి మోహన్ ఆదేశాల మేరకు శుక్రవారం చేర్యాల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పాకాల అనిల్ ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరణ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు భూమిగారి రాజేందర్ హాజరై మాట్లాడుతూ.. చేవెళ్ల డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ తుంగలో తొక్కిందని డాక్టర్ అంబేద్కర్ అభయహస్తం పథకం ద్వారా దళితులకు 12 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలని, దళితులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని అన్నారు. లేని లేని పక్షంలో మరో పోరాటానికి సిద్ధపడతామని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి మూడెకరాల భూమి ఇవ్వాలని,పరిశుద్ధ్య కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 25 వేల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు భూమిగారి నర్సింలు, మల్లిగారి వినయ్,భూమిగారి విజయ్, సంజిత్, గంధమాల మహేష్, భూమిగారి శివ, హనుమంతు, సాయి, శ్రావణ్, నాగిని రాజు, వివేక్, రమణ, దీక్షిత్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్యపై
# వనపర్తిలో టిఆర్ఎస్ ఏంప టిపిజెఎంప భారీ నిరసన




**వనపర్తి బ్యూరో, ఆగస్టు 21 (జనంసాక్షి):** నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లిలో నాగార్జున పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ కె. రూపారెడ్డి హత్యకు గురైన ఘటనను తీవ్రంగా ఖండిస్తూ వనపర్తి జిల్లా టిఆర్ఎస్ ఎంఎ ఆధ్వర్యంలో గురువారం వనపర్తి పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వనపర్తి జిల్లా టిఆర్ఎస్ ఎంఎ పరిధిలోని అన్ని మండలాలకు చెందిన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, పాఠశాలల యాజమాన్య ప్రతినిధులు,టి పి జేఎంఎ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రూపారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి, ఉపాధ్యాయుల భద్రతకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, వారి భవిష్యత్తును తీర్చిదిద్దే గురువుపై ఇలాంటి దారుణ ఘటన చోటుచేసుకోవడం యావత్ విద్యారంగాన్ని తీవ్రంగా కలచివేసిందని, టి ఆర్ ఎస్ ఎం ఎ , టి పి జె ఎం ఏ ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి, వాస్తవాలను పూర్తిగా వెలుగులోకి తీసుకురావడంతో పాటు బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. "గురువు--విద్యార్థి సంబంధం పవిత్రమైనది. ఉపాధ్యాయులపై దాడులు, దౌర్జన్యాలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి. ఉపాధ్యాయులకు రక్షణ కల్పించే ప్రత్యేక చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి" అని వారు డిమాండ్ చేశారు.అలాగే విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, మానవీయత, బాధ్యతాయుత ప్రవర్తన పెంపొందించేలా పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల ప్రవర్తనలో వచ్చే మార్పులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిశితంగా గమనించాలని సూచించారు. విద్యార్థులు మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.నిరసన అనంతరం వనపర్తి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలకు వినతిపత్రాలు సమర్పించారు. ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్య ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు భవిష్యత్తులో రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉపాధ్యాయులు, పాఠశాలలు, విద్యాసంస్థలకు తగిన భద్రత కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ కళాశాలల యజమాన్యం లెక్చరర్లు, పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాగర్‌కర్నూల్ యువకుల 'బోనం మీద బోనం' పాట ఆవిష్కరణ

- నాగర్‌కర్నూల్ జిల్లా యువత ప్రతిభకు ప్రశంసలు
- తెలంగాణ సంస్కృతి, బోనాల వైభవాన్ని చాటిచెప్పేలా పాట రూపకల్పన



**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, ఆగస్టు 21 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ వైభవాన్ని, తెలంగాణ ప్రజల భక్తి భావాన్ని ప్రతిబింబించేలా నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన యువకులు రూపొందించిన బోనం మీద బోనం పాటను శుక్రవారం హైదరాబాద్ ఫిలింనగర్‌లోని వైజయంతి మూవీస్ కార్యాలయంలో ప్రముఖ సినీ దర్శకుడు, కల్కి 2898 ఏడీ చిత్ర దర్శకుడు నాగ్ అశ్విన్ చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు.నూతనోత్సాహంతో, తమలోని కళా ప్రతిభను నమ్ముకుని నాగర్‌కర్నూల్ ప్రాంతానికి చెందిన యువకులు రూపొందించిన ఈ పాటకు విడుదల కార్యక్రమంలో విశేష స్పందన లభించింది. తెలంగాణ సంప్రదాయాలు, బోనాల పండుగ ప్రత్యేకత, అమ్మవారి భక్తి, జానపద సంస్కృతిని ప్రతిబింబించేలా పాటను రూపొందించడం పట్ల పలువురు అభినందనలు వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా దర్శకుడు నాగ్ అశ్విన్ మాట్లాడుతూ.. నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన యువకులు తమ ప్రతిభను నమ్ముకుని ఇంత మంచి పాటను రూపొందించడం అభినందనీయమన్నారు. 'బోనం మీద బోనం' పాట తనను ఎంతగానో ఆకట్టుకుందని, పాటలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, బోనాల పండుగ గొప్పతనాన్ని చక్కగా ఆవిష్కరించారని ప్రశంసించారు.మన తెలంగాణ ప్రాంతంలో బోనాల పండుగకు ఎంతో విశిష్టమైన స్థానం ఉందని, తరతరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయాన్ని పాట రూపంలో ప్రజలకు మరింత చేరువ చేయడం మంచి పరిణామమని నాగ్ అశ్విన్ పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన యువత తమలోని కళా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ముందుకు రావడం అభినందనీయమన్నారు. కళామతల్లి ఆశీస్సులు ఇలాంటి ప్రతిభావంతులైన యువకులకు ఎల్లప్పుడూ ఉండాలి. తమ కళను, కలలను నమ్ముకుని ముందుకు సాగుతున్న వీరంతా రానున్న రోజుల్లో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలి" అని నాగ్ అశ్విన్ ఆకాంక్షించారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే ఇలాంటి ప్రయత్నాలను ప్రతి ఒక్కరూ ఆదరించాలని, ముఖ్యంగా నాగర్‌కర్నూల్ ప్రాంతానికి చెందిన యువ ప్రతిభను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. యువతకు ప్రజలు, కళాభిమానులు అండగా నిలిస్తే మరిన్ని మంచి కళా సృష్టులు వెలుగులోకి వస్తాయని పేర్కొన్నారు.బోనాల పండుగ విశిష్టతను, తెలంగాణ జానపద సంస్కృతి వైభవాన్ని తమ పాట ద్వారా చాటిచెప్పాలనే ఉద్దేశంతో 'బోనం మీద బోనం' పాటను రూపొందించినట్లు యువకులు తెలిపారు. తమ పాటను ప్రముఖ దర్శకుడు నాగ్ అశ్విన్ చేతుల మీదుగా విడుదల చేయడం ఎంతో ఆనందంగా, గర్వంగా ఉందన్నారు.నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి సినిమా, సంగీతం, జానపద కళలు తదితర రంగాల్లో ప్రతిభ కలిగిన యువత ముందుకు రావడం పట్ల జిల్లావాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బోనం మీద బోనం పాటకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభించి, తమ ప్రయత్నానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని యువకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# 18-55 ఏళ్ల బీసీ మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు

- సెప్టెంబర్ 15లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు అవకాశం



**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 21(జనంసాక్షి):** బీసీ మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రోత్సాహం అందించేందుకు 'ఇంటింటికి ఇంది రమ్మ కుట్టు మిషన్' పథకం కింద ఉచిత కుట్టు మిషన్ల పంపిణీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జగదీష్ తెలిపారు. అర్హులైన మహిళలు సెప్టెంబర్ 15లోగా tgobmms.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 18 నుంచి 55 ఏళ్లలోపు వయస్సు కలిగి, నిరుద్యోగులు, నిరుపేదలు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, అనాథ మహిళలు, టైలరింగ్ శిక్షణ సర్టిఫికెట్ ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. కులం, ఆదాయం, నివాసం, ఆధార్, విద్యార్హత, టైలరింగ్ శిక్షణ ధ్రువపత్రాలతో పాటు తెల్ల రేషన్ కార్డు లేదా ఆహార భద్రత కార్డు కలిగి ఉండాలని పేర్కొన్నారు. కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలలోపు ఉండాలని, కుటుంబంలో ఒక్కరికే అవకాశం ఉంటుందని తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో బీసీ స్వయం ఉపాధి పథకం కింద ఆర్థిక లబ్ధి పొందిన వారు అర్హులు కాదని స్పష్టం చేశారు. దరఖాస్తులను ధ్రువపత్రాలతో గ్రామీణ ప్రాంతాల వారు సంబంధిత ఎంపీడీవోకు, పట్టణ ప్రాంతాల వారు మున్సిపల్ కమిషనర్లకు సెప్టెంబర్ 15లోగా సమర్పించాలని సూచించారు.

# శ్రీ బంగారు మైసమ్మ ఆలయంలో వరలక్ష్మి వ్రత పూజలు



**జడ్చర్ల, ఆగస్టు 21 (జనంసాక్షి):** మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేట 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవాలయంలో శుక్రవారం శ్రావణ వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు జరిపి, దివ్య మంగళ రూపంలో విశేషంగా అలంకరించారు. వరలక్ష్మి వ్రతం కావడంతో మహిళా భక్తులు విశేష సంఖ్యలో ఆలయానికి చేరుకుని అమ్మవారికి వాయనాలు సమర్పించి, తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త గోనెల నరేందర్ - మహేశ్వరి దంపతులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

- ముగ్గురు పట్టివేత , మరో ముగ్గురు పరారు స్థావరాలలో నగదు, బైక్‌లు స్వాధీనం

**మిడ్జిల్ ఆగస్టు 21 (జనంసాక్షి):** మిడ్జిల్ గ్రామ శివారులో జోరుగా సాగుతున్న పేకాట స్థావరంపై పోలీసులు ఆకస్మిక దాడి నిర్వహించారు. పక్క సమాచారం మేరకు స్పందించిన పోలీసులు, జూదం ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను సంఘటనా స్థలంలోనే పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు.ఈ దాడిలో నిందితుల వద్ద నుంచి రూ. 2,000 నగదుతో పాటు, వారు అక్కడకు రావడానికి వినియోగించిన 4 ద్విచక్ర వాహనాలను (బైక్‌లను) పోలీసులు స్వాధీనం చేసుకుందామని ఎస్సై శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. అదుపులోకి తీసుకున్న ముగ్గురిపై జూదం చట్టం కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సమాజంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

# భక్తులతో కిక్కిరిసిన లోకాయపల్లి లక్ష్మమ్మ దేవాలయం..పులకించిన భక్తులు



**నారాయణపేట, ఆగస్టు 21(జనంసాక్షి):** పవిత్ర శ్రావణ శుక్రవారం సందర్భంగా కొండ కొనల మధ్య గల లోకాయ పల్లి లక్ష్మమ్మ దేవాలయం మహి ళలు భక్తులతో కిక్కిరిసిపోయింది.అంతకుముందు ఆలయ అర్చకులు సోమ శేఖరస్వామి మంత్రో చ్చర ణాలతో అమ్మవారికి సుప్ర భాతసేవా మహా అభిషేకం కుంకుమార్చన నూతన వస్త్రాలు సమర్పించి అమ్మ వారికి ఒడి నింపే కార్యక్ర మం మహా అలంకరణ నైవేద్యం మహా మంగళహారతినిర్వహించారు.సర్వదర్శనంతో భక్తులు పిలకించారు. ఆలయ కమిటి ఆధ్వర్యంలో మహిళలచే సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం బట్టి ఎంకటమ్మ తిప్పన్న దంపతులు ప్రత్యేకపూజలు నిర్వహించి పెద్దఎత్తున భక్తులకు అన్నప్రసాద విత రణ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్,ఆలయ అధ్యక్షులు శశికాంత్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మధుసుదన్ రెడ్డి, కోశాధికారి అశోక్ ఉపాధ్యక్షులు కన్నా జగదీష్ ,మాజీ సర్పంచ్ పిల్లి నర్సింహులు,సంతోష్ నామజీ భక్తులు మహిళలు పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ వారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**మల్దకల్, ఆగస్టు 21 (జనంసాక్షి):** మండల పరిధిలోనినాగర్‌దొడ్డి గ్రామంలో శుక్రవారంఅర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను సర్పంచ్ కె. వెంకటేశ్వరమ్మ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వయంగా పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.

ఈ డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రాష్ట్రంలో ఎక్కడి నుండైనా రేషన్ సరుకులు పొందే వెసులుబాటు కలుగుతుంది. డిజిటల్ వ్యవస్థ ద్వారా ఎలాంటి అవినీతికి తావులేకుండా, పారదర్శకంగా పేదలకు రేషన్ సరుకులు అందుతాయి. సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గ్రామంలోని ప్రతి అర్హులైన పేద కుటుంబానికి అందేలా చూడటమే మా ప్రధాన లక్ష్యంఅని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కె. వెంకటేశ్వరమ్మ సత్యన్న, ఉపసర్పంచ్ జార్జి,గ్రామ సెక్రెటరీ తిరుమలేష్,రేషన్ డీలర్లు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఉప్పల వెంకటేష్ ఆర్థిక సాయం



**కల్వకుర్తి,ఆగస్టు 21(జనంసాక్షి):**అనారోగ్యంతో మృతి చెందిన హనుమాన్‌నగర్ కాలనీకి చెందిన కారగండ్ల సుమతమ్మ కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆర్థిక సాయం అందించారు. సుమతమ్మ మృతి చెందిన విషయం బీఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల వెంకటేష్ స్పందించి కుటుంబ సభ్యులకు తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ రాచోటి శ్రీశైలం, ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకుడు దాచేపల్లి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పునుంతలలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**ఉప్పునుంతల, ఆగస్టు 21(జనంసాక్షి):** ఉప్పునుంతల మండల కేంద్రంలోని రైతు వేదికలో ఈ నెల 23న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు కర్నె లక్ష్మీనారాయణ తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చేతుల మీదుగా మధ్యాహ్నం 2 గంటలకు ఈ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు.

మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, గ్రామ అధ్యక్షులు తమ గ్రామాలకు చెందిన లబ్ధిదారులను కార్యక్రమానికి తీసుకురావాలని కోరారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, యువకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పెద్దపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**మల్దకల్, ఆగస్టు 21 (జనంసాక్షి):** మండల పరిధిలోనిపెద్దపల్లి గ్రామంలో శుక్రవారంఅర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు కార్డులను అందజేశారు.స్మార్ట్ రేషన్ కార్డులతో రాష్ట్రంలో ఎక్కడి నుండైనా రేషన్ తీసుకునే సౌకర్యం కలుగుతుంది. డిజిటల్ వ్యవస్థ ద్వారా అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా రేషన్ సరుకులు అందుతాయి.

ప్రతి అర్హులైన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తాముఅని సర్పంచ్ శిరీష తెలిపారు.ఈ కార్యక్రమంలో జిపిఓ యాదగిరి,పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్ ఉపసర్పంచ్ లక్ష్మి నర్సింహా, వార్డుసభ్యులు,శివ,వెంకటేష్,గ్రామస్తులుశివన్న,కురువ నర్సింహా, అశోక్,ప్రశాంత్, రంగస్వామి,అంజి,తదితరులు పాల్గొన్నారు.

# రమేష్‌ది రాజకీయ దిగజారుడు వ్యాఖ్యలు: మల్లేశం గౌడ్

- ఆరోపణలకు ఆధారాలు చూపాలి... లేదంటే ప్రజల ముందు క్షమాపణ చెప్పాలి?
- కాంగ్రెస్ పార్టీ వల్లే సర్పంచ్ నుంచి ఎంపీపీ, జెడ్పిటిసి వరకు పదవులు పొందిన విషయాన్ని మర్చిపోయావా..

**కొల్చారం, ఆగస్టు 21 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీలో మూడు దశాబ్దాలుగా కొనసాగి సర్పంచ్, ఎంపీపీ, జడ్పీటీసీ వంటి పదవులు అనుభవించిన అరిగే రమేష్ కుమార్.. ఇప్పుడు అదే పార్టీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని కొల్చారం మండల కాంగ్రెస్ కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఆంజనేయులు గౌడ్‌ను బ్రోకర్‌గా,బ్రోకర్‌గా సంబోధించడం తీవ్రంగా ఖండించారు. శుక్రవారం కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో పోతంశెట్టిపల్లి హనుమమ్మ గార్డెన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. నాగులగారి మల్లేశం గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని కన్నతల్లిగా భావించి పనిచేసిన నాయకులపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం రమేష్‌కు తగదన్నారు. కాంగ్రెస్ పార్టీ వల్లే సర్పంచ్ నుంచి ఎంపీపీ, జడ్పీటీసీ వరకు పదవులు పొందిన విషయాన్ని మర్చిపోవద్దని సూచించారు. 30 ఏళ్లలో రంగంపేటకు ఏం అభివృద్ధి చేశావో ప్రజలకు చెప్పు అంటూ మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్లుగారి శ్రీనివాస్ రెడ్డి సవాల్ విసిరారు. యువ నాయకులను తప్పుదోవ పట్టిస్తూ కాంగ్రెస్ పార్టీపై, జిల్లా నాయకులపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రంగంపేటకు వచ్చిన సభకు సంబంధించిన స్థలంపై కూడా రమేష్ వివరణ ఇవ్వాలని శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు.



తనపై వచ్చిన ఆరోపణలకు సమాధానం చెప్పాలని, లేనిపక్షంలో ప్రజల ముందు క్షమాపణ చెప్పాలని సవాల్ చేశారు. ప్రస్తుతం బీఆర్ఎస్‌లో చేరి కాంగ్రెస్ నాయకులపై విమర్శలు చేయడం వెనుక కారణమేంటని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు.

రమేష్ ఆస్తులకు సంబంధించిన వివరాలను త్వరలో జిల్లా కలెక్టర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. ఆధారాలు లేకుండా కాంగ్రెస్ నాయకులపై ఆరోపణలు చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో అప్పాజీపల్లి సర్పంచ్ వెంకట్ గౌడ్(గజిని), చిన్నఘనపూర్ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, రంగంపేట మాజీ సర్పంచ్ బండి సుజాత రమేష్, అంసాన్‌పల్లి మాజీ సర్పంచ్ మన్నే శ్రీనివాస్, చిన్నఘనపూర్ సొసైటీ చైర్మన్ మంద నాగయ్య, వరిగుంతం మాజీ ఎంపీటీసీ తుడుం రామకిష్టయ్య, రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షుడు గొండ కృష్ణ, సంగయ్యపేట గ్రామ శాఖ అధ్యక్షుడు ఆగం గౌడ్, కొమ్ముల రవీందర్ గౌడ్, ఏర్పుల రమేష్, నర్సింలు, కొప్పుల యేసు రాజు, బండి మల్లేశం, శ్రీరాములు, సామెల్, రవీందర్, శ్రావణ్, చిలుక ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేరులో వైభవంగా వరలక్ష్మీ మాత వ్రతం

**పెబ్బేరు, ఆగస్టు 21 (జనంసాక్షి):** వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో వరలక్ష్మీ వ్రత మహోత్సవాన్ని మహిళలు భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రావణ మాసంలో మహిళలు అత్యంత భక్తితో నిర్వహించే వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకొని ఆలయంలో శుక్రవారం తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.



ముందుగా ఆలయంలో కొలువై ఉన్న శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అమ్మవారికి అర్చకుల ఆధ్వర్యంలో అభిషేకాలు, అలంకరణలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని అత్యంత సుందరంగా అలంకరించి భక్తులకు ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం పెబ్బేరు పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మహిళలతో సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా అర్చకులు వెంకటేశ్వర్లు శర్మ అమ్మవారి మహిమతో పాటు వరలక్ష్మీ వ్రత విశిష్టతను భక్తులకు వివరించారు. వరలక్ష్మీ వ్రతం స్త్రీలకు ఎంతో పవిత్రమైన వ్రతమని, కుటుంబంలో సుఖశాంతులు, సౌభాగ్యం, ఐశ్వర్యం, ఆరోగ్యం కలగాలని కోరుకుంటూ పూజలు నిర్వహించారు

**లలితా త్రిపుర సుందరి అమ్మవారి విశిష్టత...**

శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అమ్మవారు శక్తి స్వరూపిణిగా, జగన్మాతగా భక్తులు కొలుస్తారు. అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ఆరాధించడం ద్వారా మనసుకు ప్రశాంతత, కుటుంబానికి శుభం, సౌభాగ్యం కలుగుతాయని భక్తుల విశ్వాసం. సృష్టి, స్థితి, లయలకు మూలమైన పరాశక్తి స్వరూపంగా లలితా త్రిపుర సుందరి అమ్మవారిని శ్రీవిద్యా సంప్రదాయంలో అత్యంత భక్తితో పూజిస్తారు. అమ్మవారి కృపతో భక్తుల జీవితాల్లో సుఖసంతోషాలు, ఐశ్వర్యం, శాంతి వెల్లివిరియాలని భక్తులు ప్రార్థించారు. అనంతరం అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. వరలక్ష్మీ వ్రత మహోత్సవాన్ని నిర్వహించేందుకు ప్రత్యేకంగా విచ్చేసిన అర్చకులు వెంకటేశ్వర్లు శర్మను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వరలక్ష్మీ వ్రత మహోత్సవం సందర్భంగా శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం అమ్మవారి నామస్మరణం మార్మోగింది. మహిళల సామూహిక వ్రతం, అమ్మవారి పల్లకి సేవ, భజన సంకీర్తనలు, తీర్థప్రసాదాలు ఏర్పాటు చేశారు.

# బీసీలను విమర్శిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలో ఉండవు

- ఆల్ ఇండియా దమ్మా పార్టీ వ్యవస్థాపకులు శంకర్



**చిన్నశంకరంపేట, ఆగస్టు 21 (జనంసాక్షి):** బీసీలను విమర్శిస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలో ఉండవని ఆల్ ఇండియా దమ్మ పార్టీ వ్యవస్థాపకులు అధ్యక్షులు అచ్చంపేట శంకర్ అన్నారు. శుక్రవారం చిన్నశంకరం పేట మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, తెలిపారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఓబీసీలను విస్మరిస్తే రాజకీయపరంగా తీవ్ర నష్టం పోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు దివ్యాంగులకు ఆరువేలలు, వృద్ధులకు వితంతువులకు నాలుగువేలకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ సంఘం నేతలు బీసీ వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కుమ్మరి కుమార్, జిల్లా అధ్యక్షుడు బాచుపల్లి పాండు, జిల్లా ప్రధాన కార్యదర్శి సం దిగల భూమయ్య, వాసు రామ్ నాయక్, రమేష్, చిప్పకృష్ణ, రెడ్యానాయక్, భిక్షనాయక్, చందర్ నాయక్, శంకర్ ప్రసాద్ నాయక్, పాల్గొన్నారు.

# కొత్త రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ చేసిన సర్పంచ్



**మల్దకల్, ఆగస్టు 21 (జనంసాక్షి):** మల్దకల్ మండలంలోని అమరవాయి గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ తూమ్ కృష్ణారెడ్డి రేషన్ స్మార్ట్ కార్డులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రేషన్ కార్డుల పంపిణీలో పారదర్శకత పెంచడం నకిలీ కార్డులకు అడ్డుకట్టు వేయడం సులభంగా గుర్తించడం ఈ స్మార్ట్ కార్డు ప్రధానఉద్దేశం అని అధికారులు తెలిపారు. అర్హులైన కుటుంబాలు తమ కార్డు వివరాలను తోపాటు అన్ని బార్ కోడింగ్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు.ప్రతి ఒక్కరికి 6 కిలోలు సన్న బియ్యం పంపిణీ చేస్తుందని గ్రామ సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రంగన్న,జిపిఓ శ్రీనివాసులు,పంచాయతీ కార్యదర్శి భాస్కర్, ఫీల్డ్ అసిస్టెంట్ రఘుపతి,రేషన్ డీలర్ తిమ్మారెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్తీక్ కుమార్‌ను సన్మానించిన పాపిశెట్టి రాము



**వెల్దండ, ఆగస్ట్ 21 (జనంసాక్షి):** వెల్దండ మండల ప్రజలకు ఉత్తమ సేవలు అందించినందుకు గాను తహసిల్దార్ కార్తీక్ కుమార్ ఉత్తమ అవార్డు పొందిన సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహసిల్దార్ కార్తీక్ కుమార్ ను ఆమనగల్ కౌన్సిలర్ సభ్యులు పాపిశెట్టి రాము మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా రామ మాట్లాడుతూ అధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందించినప్పుడే భవిష్యత్తులో కూడా వారు ఎక్కడ ఉన్న ప్రజలందరూ గుర్తించుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో రామన్నవిత్ర మండలి సభ్యులు శ్రీను నాయక్ తో పాటు తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయుల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

- రూపా రెడ్డి హత్యను తీవ్రంగా ఖండించిన ట్రాస్మా
- 1,500 మంది ఉపాధ్యాయులతో శాంతి ర్యాలీ
- అధికారులకు వినతి పత్రాల సమర్పణ

జడ్చర్ల, ఆగస్టు 21 (జనంసాక్షి): నల్లగొండ జిల్లాలో ప్రైవేట్ పాఠశాల హెచ్ఎం రూపా రెడ్డి దారుణ హత్యను నిరసిస్తూ జడ్చర్ల ట్రాస్మా ఆధ్వర్యంలో శుక్రవారం శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అయ్యూబ్ అహ్మద్ ఖాన్, పట్టణ అధ్యక్షుడు నరేష్ కుమార్ మాట్లాడుతూ రూపా రెడ్డిపై కత్తులతో దాడి చేసి హత్య చేయడం సమాజాన్ని తీవ్రంగా కలచివేసిందన్నారు. నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, బాధితురాలి కుటుంబానికి రూ. 5 కోట్ల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఉపాధ్యాయులపై దాడులు జరగకుండా



ప్రభుత్వం పటిష్ట రక్షణ కల్పించాలన్నారు. కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. ఎంఈఓ కార్యాలయం నుంచి నేతాజీ చౌక్, గాంధీ చౌక్ మీదుగా సాగిన ర్యాలీలో 1,500 మంది ఉపాధ్యాయులు,




ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు. అనంతరం తహశీల్దార్, సీఐ, ఎక్సైజ్ సీఐలకు వినతిపత్రాలు ఇచ్చారు. కార్యక్రమంలో ట్రాస్మా ప్రతినిధులు విష్ణువర్ధన్, సందీప్, గోవర్ధన్, సత్యం, శ్రీనాథ్ రెడ్డి, రఫిక్, బాలరాజ్, శ్రీనాథ్, గోపీనాథ్, విజయ్, అనూష, వరలక్ష్మి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## సంగంబండ

# కాలువ పూడిక తీయించిన మంత్రి సోదరుడు



కృష్ణ, ఆగస్టు 21 (జనంసాక్షి): నేరేడుగం దొడ్డి నుండి కృష్ణ మండలం గుడెబల్లూర్ గ్రామాలకు వెళ్లే సంగంబండ డ్యాం కెనాల్ పూడికతీత పనులను రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి సోదరుడు మక్తల్ మాజీ ఉపసర్పంచ్ వాకిటి శేషగిరి దగ్గరుండి పర్యవేక్షిస్తూ, పనులు వేగంగా నాణ్యతతో జరిగేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటు న్నారు.రైతులకు సాగునీరు సక్రమంగా అందాలి, కాలువలు శుభ్రంగా ఉండాలి, నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకాలు ఉండకూడదనే ఉద్దేశంతో వాకిటి శేషగిరి స్వయంగా పనులను పరిశీలిస్తూ ముందుకు సాగడం అభినందనీయమని రైతులు పేర్కొన్నారు. పదవి ఉన్నా లేకపోయినా ప్రజల కోసం పనిచేయడమే నిజమైన నాయకత్వానికి నిదర్శనం. ప్రజల సమస్య లను తన సమస్యగా భావించి, పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వాకిటి శేషగిరి సేవాభావం మక్తల్ ప్రాంత ప్రజలకు స్ఫూర్తిదాయకం అన్నారు.

# సిఐఆర్ అప్లికేషన్ ద్వారా పోగొట్టుకున్న ఫోన్ల రికవరీ

- నవాబుపేట ఎస్ఐ గారికి బాధితుల కృతజ్ఞతలు
- ఎస్ఐ (నరేందర్) గారి చాకచక్యంపై ప్రశంసల జల్లు







నవాబుపేట, ఆగస్టు 21(జనంసాక్షి): ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ నవాబుపేట పోలీసులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను వేగంగా రికవరీ చేస్తున్నారు. సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (CEIR) అప్లికేషన్ ద్వారా ట్రేస్ చేసి, ఇద్దరు బాధితులకు వారి ఫోన్లను ఈరోజు నవాబుపేట ఎస్ఐ గారు సురక్షితంగా అందజేశారు.
పోగొట్టుకున్న ఫోన్లపై తక్షణమే స్పందించి, సాంకేతికతను జోడించి బాధితులకు తిరిగి అప్పగించడంలో నవాబుపేట ఎస్ఐ గారు చూపిన చొరవ, చాకచక్యంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. నిర్లక్ష్యం చేయకుండా పాత కేసులను సైతం వెంటాడి ఫోన్లను రికవరీ చేయడం ఎస్ఐ గారి కర్తవ్య దీక్షకు నిదర్శనమని బాధితులు కొనియాడారు. తమ విలువైన ఫోన్లను చేతికి అందించిన ఎస్ఐ గారికి మరియు పోలీస్ సిబ్బందికి బాధితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ గారు మాట్లాడుతూ.. ప్రజలు తమ మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్నా, లేదా దొంగతనానికి గురైనా కాలయాపన చేయకుండా వెంటనే సిఇఐఆర్ (CEIR) పోర్టల్‌లో ఫోన్ వివరాలను నమోదు చేయాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా దొంగిలించబడిన ఫోన్లను బ్లాక్ చేయడంతో పాటు సులభంగా ట్రేస్ చేయవచ్చని ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా ప్రభుత్వం

- కొత్త రేషన్ కార్డుల పంపిణీ



కొత్తపల్లి, ఆగస్టు 21 (జనంసాక్షి): నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను అందిస్తోంది. ఇందులో భాగంగా శుక్రవారం కొత్తపల్లి మండలంలోని దుప్పటిగట్టు గ్రామంలో అర్హులైన పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు. రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందడంతో పాటు, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత చేరువ కానున్నాయి. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఆహార భద్రత కల్పించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. కొత్త రేషన్ కార్డులు అందుకోవడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు తమకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దుప్పటిగట్టు గ్రామ సర్పంచ్ వెంకటయ్య, ఉపసర్పంచ్ వెంకటయ్య, జీపీఓ కృష్ణ, రేషన్ డీలర్ వెంకటరెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల లబ్ధిదారుల ఎంపికపై మంత్రి జూపల్లి పరిశీలన



పెంట్లవెల్లి మండలం, ఆగస్టు 21 (జనంసాక్షి): పెంట్లవెల్లి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో భాగంగా గౌరవ మంత్రివర్యులు శ్రీ జూపల్లి కృష్ణారావు గారు లబ్ధిదారులు ప్రస్తుతం నివసిస్తున్న ఇళ్ల స్థితిగతులను స్వయంగా పరిశీలించి, అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు.
అదేవిధంగా, ఇప్పటికే గోడలు నిర్మించుకుని స్లాబ్ వేసుకునే స్థితిలో ఉన్న అర్హులైన లబ్ధిదారులకు రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందించే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. అలాగే, ఇల్లు నిర్మాణంలో బేస్ లెవెల్ వరకు పూర్తి చేసుకుని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా మిగతా నిర్మాణాన్ని కొనసాగించలేకపోతున్న అర్హులైన లబ్ధిదారులకు రూ.4 లక్షల ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధి చేకూర్చుతున్నామని వెల్లడించారు. అర్హత, ఇంటి ప్రస్తుత స్థితిగతులు మరియు లబ్ధిదారుల ఆర్థిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేపడుతున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామన్ గౌడ్, హౌసింగ్ డీఈ రాజవర్ధన్ రెడ్డి వార్డు మెంబర్ బోడ రాజు, మోహన్ కుమార్ ఆసిఫ్ ఎర్ర శ్రీను వంగ భాస్కర్ గౌడ్. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# పాలెం ఎస్వీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకం



నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఆగస్టు 21(జనంసాక్షి): నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం పాలెం శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ ఱ సైన్స్ కళాశాల (స్వయంప్రతిపత్తి)లో 2026--27 విద్యా సంవత్సరానికి కంప్యూటర్ సైన్స్/కంప్యూటర్ అప్లికేషన్స్ మరియు తెలుగు విభాగాల్లో అతిథి అధ్యాపకుల (గెస్ట్ ఫ్యాకల్టీ) నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. రాములు తెలిపారు. ఆసక్తి మరియు అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను విద్యార్హతల ధృవపత్రాలు, మార్కుల మెమోలు, అనుభవ పత్రాలు మరియు ఇతర సంబంధిత పత్రాలతో కలిసి ఈ నెల 23 సాయంత్రం 4.30 గంటలలోపు కళాశాల కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. ఆగస్టు 24, 2026 ఉదయం 10.30 గంటలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (సైన్స్), నాగర్‌కర్నూల్‌లో ఇంటర్వ్యూ నిర్వహించబడుతుందని అన్నారు. సంబంధిత సబ్జెక్టుల్లో పిజిలో జనరల్ అభ్యర్థులు కనీసం 55శాతం, ఎస్సీ /ఎస్టీ అభ్యర్థులు 50శాతం మార్కులు సాధించి ఉండాలన్నారు. పిహెచ్ డి/నెట్/సైలెంట్/సెట్ అర్హత కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని అలాంటి అభ్యర్థులు అందుబాటులో లేని పక్షంలో సంబంధిత సబ్జెక్టుల్లో పిజి అర్హత కలిగిన వారిని పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. బోధనా అనుభవం ఉన్న అభ్యర్థులకు అదనపు వెయిటేజ్ ఇవ్వబడుతుందన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

# మామిళ్లపల్లి చెరువులో మొసలి లేదు.. ఫేక్ ప్రచారమే

- తప్పుడు ప్రచారాలు చేస్తే శిక్ష తప్పదు: ఎస్సై పుట్ట మహేష్
- చెరువును పరిశీలించాం.. మొసలి ఉన్నట్లు ఆధారాలు లేవు: ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రజిత



ఉప్పునుంతల (జనంసాక్షి): ఉప్పునుంతల మండల పరిధిలోని మామిళ్లపల్లి గ్రామంలోని ఊరచెరువులో మొసలి ఉన్నట్లు సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని పోలీస్, అటవీ శాఖ అధికారులు స్పష్టం చేశారు. శుక్రవారం చెరువును క్షేత్రస్థాయిలో పరిశీలించిన అధికారులు మొసలి ఉన్నట్లు ఎలాంటి ఆనవాళ్లు, ఆధారాలు కనిపించలేదని తెలిపారు.
సోషల్ మీడియాలో మొసలి ఉన్నట్లు చేసిన ప్రచారంపై ఉప్పునుంతల ఎస్సై పుట్ట మహేష్ గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులను విచారించారు. విచారణలో తామే మొసలి ఉన్నట్లు ఫేక్ ప్రచారం చేసినట్లు వారు అంగీకరించారని ఎస్సై తెలిపారు. తాము చేసిన ప్రచారం పూర్తిగా తప్పుడు సమాచారమని, ఎవరూ నమ్మవద్దని వారు చెప్పినట్లు పేర్కొన్నారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రజిత ఆధ్వర్యంలో అటవీ శాఖ సిబ్బంది ఊరచెరువును పరిశీలించారు. చెరువులో మొసలి ఉన్నట్లు ఎలాంటి ఆనవాళ్లు, ఆధారాలు కనిపించలేదని ఆమె తెలిపారు. దీంతో సోషల్ మీడియాలో జరుగుతున్న మొసలి ప్రచారం అవాస్తవమని అధికారులు స్పష్టం చేశారు.
తప్పుడు ప్రచారం కారణంగా గ్రామస్తులు, పశువుల కాపరులు, గొర్రెల పెంపకందారులు ఆందోళనకు గురయ్యారని అధికారులు తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే ప్రతి సమాచారాన్ని ప్రజలు గుడ్డిగా నమ్మకుండా, అధికారికంగా నిర్ధారించిన సమాచారాన్నే విశ్వసించాలని ఎస్సై పుట్ట మహేష్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రజిత సూచించారు. ఆధారాలు లేకుండా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా తప్పుడు ప్రచారాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై పుట్ట మహేష్ హెచ్చరించారు.

## కోట మైసమ్మ

# ఆలయ నిర్మాణానికి భూమిపూజ

- రూ.5 వేల విరాళం అందజేసిన కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి



కల్వకుర్తి, ఆగస్టు 21 (జనంసాక్షి): కల్వకుర్తి మండలం ముకురాల గ్రామంలోని కోట మైసమ్మ ఆలయ నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ నిర్వహించారు.
శిథిలావస్థకు చేరిన ఆలయాన్నిపునర్నిర్మించాలని గ్రామస్తులు నిర్ణయించుకుని, అందుకు తమవంతు సహకారం అందించాలని కోరారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు ముకురాల తిరుపతిరెడ్డి గ్రామ సర్పంచ్,పెద్దల సమక్షంలోఆలయ నిర్మాణానికి రూ.5 వేల నగదు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం,ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆలయ నిర్మాణం పూర్తయిన అనంతరం పరిసరాల్లో సీసీ రోడ్డు ఏర్పాటుకు తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఆలయ అభివృద్ధికి గ్రామస్తులంతా కలిసి ముందుకు రావాలని కోరారు.
ఈకార్యక్రమంలో సర్పంచ్ ఎల్లయ్య, ఉపసర్పంచ్ శీను, దేవయ్య, వెంకటయ్య,కారోబార్ముత్యాలు,రెన్వేస్‌రెడ్డి,కావలి రాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇసుక డంపులు లేకుండానే టెండర్లు ఎలా ప్రకటిస్తారు?

- **ఇసుక టెండర్లపై పలు అనుమానాలు**
- **తహసీల్దార్ తీరుపై ప్రజల ఆగ్రహం**






**మిడ్జిల్, ఆగస్టు 21 (జనంసాక్షి):** ఇసుక టెండర్లపై పలు అనుమానాలు మండలంలోని వ్యక్తం అవుతున్నాయి. క్వారీలు, రేవుల నిర్వహణలో నిబంధనలు పూర్తిగా గాలికొదిలేశారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనల ప్రకారం ఇసుక నిల్వ ఉంచేందుకు అధికారికంగా 'ఇసుక డంపులు' ఏర్పాటు చేయాల్సి ఉండగా, కనీసం ఇసుక డంపులు లేకుండానే అధికారులు టెండర్లు ఎలా పిలిచారనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంలో స్థానిక తహసీల్దార్ ఇసుక మాఫియాతో కుమ్మక్కయ్యారనే బలమైన అనుమానాలు ప్రజల్లో రేకెత్తుతున్నాయి. క్షేత్రస్థాయిలో అసలేం జరుగుతోంది? నియమ నిబంధనల ప్రకారం ప్రభుత్వం ఇసుక తవ్వకాలు, రవాణా కోసం టెండర్లు పిలిచే ముందు నిల్వ ప్రాంతాలను (డంపులను) గుర్తించి నోటిపై చేయాలి. కానీ మండలంలోని కొత్తపల్లి గ్రామ శివారులో ప్రస్తుతం ఇసుక నిల్వ ప్రాంతంలో ఎలాంటి డంపులు లేకుండానే టెండర్లకు పిలుపునిస్తూ డీడీలు కట్టుకోమని చెప్పడంపై స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అధికారిక రికార్డుల్లో డంపులు ఉన్నట్లు చూపిస్తూ, క్షేత్రస్థాయిలో మాత్రం ప్రైవేటు వ్యక్తుల భూముల్లోనో లేదా అక్రమ మార్గాల్లోనో ఇసుకను తరలించేందుకు మాఫియాకు అధికారులు సహకరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. మిడ్జిల్ తహసీల్దార్ రాఘవేంద్ర రెడ్డి పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇసుక రవాణా అక్రమాల వెనుక స్థానిక తహసీల్దార్ హస్తం ఉందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇసుక అక్రమ రవాణాదారులకు, మాఫియా ముఠాలకు తహసీల్దార్ వెన్నుదన్నుగా నిలుస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని ప్రజలు వాపోతున్నారు. డంపుల పరిశీలన చేయకుండానే, టెండర్లకు లైన్ క్లియర్ చేయడం వెనుక పెద్ద ఎత్తున చేతులు మారాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తీవ్రమైన సమస్యపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా, ప్రకృతి సంపద దోపిడీకి గురికాకుండా చూడాల్సిన బాధ్యత రెవెన్యూ, మైనింగ్ శాఖలపై ఉంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని ఈ టెండర్ల ప్రక్రియపై సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఉంది.

క్షేత్రస్థాయిలో డంపుల ఉనికిని తనిఖీ చేయాలి. ఇసుక డంపులు లేకుండానే టెండర్లకు అనుమతించిన స్థానిక తహసీల్దార్‌పై తగిన చర్యలు తీసుకోవాలనీ స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పారదర్శకమైన సమాచారాన్ని ప్రజలకు వివరించి, వారి అనుమానాలను నివృత్తి చేయాలి. అధికారులు స్పందించి వాస్తవాలను బయటపెట్టే వరకు స్థానిక ప్రజలు, ప్రజాసంఘాలు తమ పోరాటాన్ని ఆపే ప్రసక్తే లేదని స్పష్టం చేస్తున్నారు.

# ఆర్థోపెడిక్ మెగా ఉచిత వైద్య శిబిరం విజయ వంతం



**నారాయణపేట ఆగస్టు 21 (జనంసాక్షి):** లైన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట 320ఏ వారి సహకారంతో నారాయణపేట యశోద కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఆర్థోపెడిక్ మెగా ఉచిత వైద్య శిబిరం విజయవం తం అయింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లయన్ కుంభం శివ కుమార్ రెడ్డి, మల్టిపుల్ కాన్సిల్ మెంబర్ లయన్ డాక్టర్ హరి నారాయణ బట్టడ్,క్లబ్ అధ్యక్షుడు లయన్ రవికుమార్ గౌడ్ ,కార్యదర్శి లయన్ మోహన్ కుమార్ కోన,ట్రెజర్ లయన్ రాజేష్ పోలేపల్లి సీనియర్ సభ్యులు లయన్ శ్రీనివాస్ లాహోటి, లయన్ కృష్ణమూర్తి, లయన్ జనార్దన్, లయన్ సాయి నాథ్, లయన్ ఎస్.చక్రవర్తి గారు పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు. ప్రజలకు ఉచిత వైద్య సేవలను అందిస్తూ, ఆరోగ్య పరిరక్షణలో భాగస్వామ్య మైన లైన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట 320 ఎ సభ్యులకు, యశోద కేర్ హాస్పిటల్ వైద్య బృందానికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# వెంకటేశ్వర్ రెడ్డి స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరు: కుంభం శివకుమార్ రెడ్డి



**నారాయణపేట, ఆగస్టు 21(జనంసాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలోని సీవీఆర్ భవన్‌లో దివంగత కాంగ్రెస్ నేత చిట్టెం వెంకటేశ్వరరెడ్డి 60వ జయంతి సందర్భంగా నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో కాంగ్రెస్ మాజీ డీసీసీ అధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్‌చార్జి కుంభం శివకుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్టెం వెంకటేశ్వరరెడ్డి వంటి ఫైర్‌బ్రాండ్ నాయకుడు మరొకరు లేరని, ఆయన ఆశయాలను ఎవరూ భర్తీ చేయలేరని అన్నారు. ప్రాంత సమగ్ర అభివృద్ధి కోసం ఆయన రాజకీయాల్లోకి వచ్చారని, ఆయన కలలను సాకారం చేసేందుకు తాను ఎన్నో కష్టాలు, అవమానాలు, కేసులు ఎదుర్కొన్నానని తెలిపారు.

చిట్టెం పర్ణికరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించడం ద్వారా ఆయన ఆశయ సాధనలో కీలక అడుగు పడిందన్నారు. అధికారం రాచరికం కాదని, ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యమని చెప్పారు. తనతో పాటు నడిచిన లయన్స్ క్లబ్ సభ్యుల సేవలను గుర్తుచేసుకుంటూ, ఇకపై సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తానన్నారు.

సాగునీటి ప్రాజెక్టుల ద్వారా నారాయణపేటలోని చెరువులకు నీరు అందిస్తున్నామని, మాతా శిశు ఆసుపత్రి, పారామెడికల్, మెడికల్ కాలేజీ భవనాల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. రైల్వే లైన్ భూసేకరణకు రూ.430 కోట్లు మంజూరయ్యాయని, ప్రధాన రహదారులను నాలుగు లైన్లుగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. రహదారులు, రైల్వే అభివృద్ధితో నారాయణపేట మెడికల్ హబ్, పారిశ్రామిక ప్రాంతంగా ఎదిగి యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎత్తిపోతల పథకంలో రైతులకు న్యాయం చేస్తామని, నష్టపరిహారంపై దుష్ప్రచారం చేయవద్దని హెచ్చరించారు. ఇక తనకు పదవులు అవసరం లేదని, పార్టీలకు అతీతంగా ప్రజాసేవే లక్ష్యమన్నారు. ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి, చిట్టెం అభిజయ్‌రెడ్డి తండ్రి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. జయంతి సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం, అన్నదానం నిర్వహించడంతో పాటు ప్రతిభావంతులైన విద్యార్థులకు పురస్కారాలు అందజేశారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన జర్నలిస్టును కౌన్సిలర్ చౌదరి చరిత పరామర్శ

- **కుస్తీ నారాయణకు ఆర్థిక సాయం అందజేత**



**రామాయంపేట,ఆగస్టు 21 (జనంసాక్షి):** రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటివద్ద చికిత్స పొందుతున్న రామాయంపేట ప్రెస్ క్లబ్ సభ్యుడు కుస్తీ నారాయణను 5వ వార్డు కౌన్సిలర్ చౌదరి చరిత శుక్రవారం పరామర్శించారు. నారాయణ నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకునీ, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ తన వంతుగా ఆర్థిక సహాయం అందించారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో నారాయణ కాలుకు తీవ్ర గాయం కావడంతో చికిత్సపొందుతున్నారు. విషయం తెలుసుకున్న రామాయంపేట ప్రెస్ క్లబ్ సభ్యులు ఆయన నివాసానికి చేరుకుని పరామర్శించి ధైర్యం చెప్పారు. వైద్యుల సూచనలను పాటిస్తూ చికిత్స తీసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా సంయుక్త కార్యదర్శి మర్కు నగేష్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మద్దెల సత్యం, ప్రధాన కార్యదర్శి రాగి లింగం, సంయుక్త కార్యదర్శి రామారపు యాదగిరి, బీఆర్ఎస్ నాయకుడు అల్లాడి వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# క్రిమినల్ పనులు చేసే రేవంత్‌రెడ్డి సీఎం: గువ్వల బాలరాజు

- **ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి: బీజేవైఎం ధర్నా**




**వనపర్తి బ్యూరో, ఆగస్టు 21 (జనంసాక్షి):** వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎస్‌బీఐ సమీపంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేవైఎం ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. జిల్లా యువమోర్చా అధ్యక్షుడు అరవింద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలు తనకు ప్రత్యక్షంగా తెలుసన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేస్తూ, క్రిమినల్ పనులు చేసే వ్యక్తి సీఎం కావడంతోనే విద్యార్థులను క్రిమినల్స్‌గా వ్యాఖ్యానిస్తున్నారని బాలరాజు ఆరోపించారు. విద్యార్థులను అవమానించేలా ముఖ్యమంత్రి మాట్లాడటం తగదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్యార్థుల సమస్యలను పట్టించుకోకపోవడం వల్లే ప్రజల్లో ఆ పార్టీపై వ్యతిరేకత ఏర్పడిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విధంగా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాక పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఫీజులు చెల్లించలేక కొన్ని విద్యాసంస్థల్లో సర్టిఫికెట్లు అందక, ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాల విషయంలో విద్యార్థులు నష్టపోతున్నారని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే బకాయిలు విడుదల చేసి, విద్యార్థులకు సర్టిఫికెట్లు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రిన్సిపాల్ హత్యను నిరసిస్తూ విద్యాసంస్థల బంద్ విజయవంతం




**కృష్ణ, ఆగస్టు 21 (జనంసాక్షి):** నల్గొండ జిల్లా కొండమల్లిపల్లి నాగార్జున పాఠశాల ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్యను నిరసిస్తూ శుక్రవారం కృష్ణ మండలంలో ప్రవేట్ పాఠశాలల ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రైవేట్ పాఠశాలల బంద్ విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా ట్రాస్మా నాయకులు మాట్లాడుతూభవిష్యత్తులో ఇలాంటివి మళ్లీ పునరావృత్తం కాకుండా ఉండాలని, ప్రైవేట్ పాఠశాలల టీచర్ల భద్రత చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సమాజం ఎటు పోతుందని రేపటి భావి భవిష్యత్తు తరాల విద్యార్థులు చెడు అలవాట్లకు డ్రగ్స్ మత్తు పానీయాలు గంజాయి లాంటివి సేవిస్తూ విచక్షణ రహితంగా మారుతుండ డం పట్ల ప్రభుత్వం విద్యార్థుల తీరుపై మార్పు తీసు కుని రావాలని, తల్లిదం డ్రులు ఇలాంటి అంశాలపై తమ పిల్లల పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. హత్య చేసినటువంటి వారిని తప్పకుండా చట్టరీత్యా తగు శిక్ష విధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తాసిల్దార్ కి మెమొ రండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా ఉమ్మడి మండలాల వైస్ ప్రెసిడెంట్ మధుసూదన్ గౌరవ అధ్యక్షులు ప్రహ్లాద్, ప్రిన్సిపాల్ వెంకటేష్, కృష్ణయ్య, గిరిధర్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

### పెంట్లవెల్లి రెవెన్యూ
# కార్యాలయంలో మంత్రి ఆకస్మిక తనిఖీ

**పెంట్లవెల్లి మండలం, న్యూస్ ఆగస్టు 21 (జనంసాక్షి):**



నాగర్‌కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండల రెవెన్యూ కార్యాలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. దరఖాస్తులు, ఫైళ్ల పరిష్కారంలో జాప్యంపై అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల అర్జీలను పెండింగ్‌లో ఉంచి కార్యాలయాల చుట్టూ తిప్పుకోవడం సరికాదని మందలించారు. కార్యాలయంలోని మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించిన మంత్రి, అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా స్వయంగా నీటితో టాయిలెట్‌ను శుభ్రం చేశారు. అనంతరం పారిశుద్ధ్య సామగ్రి, టైల్స్ ఏర్పాటుకు ఆర్థిక సహాయం అందించారు. ప్రజలకు సేవలందించడంలో జాప్యం లేకుండా చూడటంతో పాటు కార్యాలయాల్లో పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం అధికారుల బాధ్యత అని స్పష్టం చేశారు.

# ఒకే పార్టీలో విభేదాలు.. అధిష్టానం దృష్టికి ఎమ్మెల్యే ఫిర్యాదు

**వనపర్తి, బ్యూరో ఆగస్టు 21 (జనంసాక్షి):**
అధికార కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. వనపర్తి నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే మేఘారెడ్డి, పార్టీ సీనియర్ నాయకుడు, తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి మధ్య నెలకొన్న విభేదాలు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దృష్టికి చేరాయి. శుక్రవారం ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను ఎమ్మెల్యే మేఘారెడ్డి, వనపర్తి కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు, మున్సిపల్ చైర్మన్లు, పట్టణ, మండల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి పార్టీపై, పార్టీ ఎమ్మెల్యేలపై చేసినట్లు పేర్కొంటున్న వ్యాఖ్యలపై ఎమ్మెల్యే మేఘారెడ్డి ఖర్గేకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీని కన్నతల్లితో పోల్చుతూ, పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పాటు కాంగ్రెస్ ఎమ్మెల్యేల బీఫార్మ్‌లను డబ్బులకు అమ్ముకున్నారంటూ ఆరోపణలు చేయడం పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఉందని మేఘారెడ్డి ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం. ఈ అంశంపై పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అధిష్టానాన్ని కోరినట్లు తెలిపారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై ఖర్గే సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ



వ్యవహారంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, వాస్తవాలను పరిశీలించిన అనంతరం తగిన చర్యలు తీసుకుంటామని ఖర్గే హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఒకే పార్టీలో ఉన్న ఇద్దరు ప్రజాప్రతినిధుల మధ్య పరస్పర వ్యాఖ్యలు, ఆరోపణలు పార్టీ అధిష్టానం వరకు చేరడం వనపర్తి కాంగ్రెస్‌లో నెలకొన్న అంతర్గత విభేదాలను మరోసారి తెరపైకి తెచ్చింది. అధిష్టానం విచారణ అనంతరం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మున్సిపల్ చైర్మన్లు, పట్టణ, మండల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మానోపాడ్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 21(జనంసాక్షి);** వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు శుక్రవారం మానోపాడ్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం సిబ్బంది యూనిఫాం టర్న్‌ఔట్, కిట్ ఆర్టికల్స్, స్టేషన్ రికార్డులు, పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ పరిసరాల శుభ్రత, బ్యారెక్స్, రికార్డుల నిర్వహణపై ఆరా తీశారు.
కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని, ఆస్తి సంబంధిత నేరాలు అధికంగా జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి పగలు, రాత్రి బీట్‌ల ద్వారా నిఘా పెంచాలని ఎస్పీ సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలని, ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని రిసెప్షన్ సిబ్బందికి సూచించారు. పోలీసు అధికారులు తమ పరిధిలోని గ్రామాలపై పూర్తి అవగాహనతో పాటు గ్రామ పెద్దలు, యువతతో సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు.
రౌడీ, సస్పెక్ట్, హిస్టరీ షీటర్లను నిరంతరం పర్యవేక్షించాలని, పోర్టబుల్ ఫింగర్‌ప్రింట్ డివైస్ ద్వారా అనుమానితులను తనిఖీ చేసి పాత నేరస్తులను గుర్తించాలని తెలిపారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.
సీసీటీఎన్ఎస్-2.0, టీఎస్-కాప్, ఈ-సాక్ష్య, సీడీఆర్, సీఈఐఆర్ తదితర సాంకేతిక అప్లికేషన్లను సమర్థంగా వినియోగించి నేర నియంత్రణ, దర్యాప్తులో కీలకంగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు. రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాల నివారణకు పాఠశాలలు, కళాశాలలు, పని ప్రదేశాల్లో కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా అవగాహన కల్పించాలన్నారు. డయల్-100/112 కాల్స్‌కు



త్వరగా స్పందించాలని, వాహన తనిఖీలు ముమ్మరం చేయాలని సూచించారు.
పోలీసు ఉద్యోగం కేవలం విధి నిర్వహణ కాదని, ప్రజల పట్ల బాధ్యత, సేవాభావం, చట్ట పరిరక్షణతో కూడిన పవిత్రమైన సేవ అని ఎస్పీ అన్నారు. నిజాయితీ, అంకితభావంతో పనిచేసి ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవాలని సూచించారు. సిబ్బంది సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ, డీఎస్పీ మొక్కలు నాటారు.

# మెదక్ పునర్వైభవంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



**మెదక్ టౌన్, ఆగస్టు 21, (జనంసాక్షి):** నైజాం కాలం నుంచి చారిత్రక, రాజకీయ, పరిపాలనా ప్రాధాన్యత కలిగిన మెదక్ పునర్వైభవంపై ప్రజల్లో చర్చ సాగుతోంది. ఒకప్పుడు విస్తారమైన ఉమ్మడి మెదక్ జిల్లా విభజనలతో చిన్న జిల్లాగా మారిందని ఆవేదన వ్యక్తమవుతోంది. పరిశ్రమలు, ఉపాధి అవకాశాల కొరతతో యువత నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటోందని పలువురు పేర్కొంటున్నారు.
మంభోజిపల్లి చక్కెర ఫ్యాక్టరీ పునరుద్ధరణ హామీ నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నారు. మెదక్ చారిత్రక వైభవాన్ని కాపాడుతూ పరిశ్రమలు, ఉపాధి, విద్య, వైద్యం, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని, ప్రజాప్రతినిధులు యువత భవిష్యత్తుపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

# మైనారిటీ అభివృద్ధికి రూ.45 కోట్లు: యెన్నం

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 21(జనంసాక్షి):**



మహబూబ్‌నగర్ పట్టణంలో మైనారిటీ సంక్షేమం, అభివృద్ధికి గతంలో ఎన్నడూ లేని విధంగా సుమారు రూ.45 కోట్ల నిధులు తీసుకొచ్చామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. వీరన్నపేటలోని హజ్రత్ హతావుల్లా షరీఫ్ ముస్సి దర్గా వద్ద మైనారిటీ వెల్ఫేర్ ఫండ్‌తో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రహరీగోడను ఆయన ప్రారంభించారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు నిధులు మంజూరు చేయించి హామీని నెరవేర్చినట్లు తెలిపారు.
మహబూబ్‌నగర్‌లోని కబరస్తాన్లు, దర్గాలు, మసీదులు, ఇతర మైనారిటీ ప్రార్థనా స్థలాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మంజూరైన పనులను దశలవారీగా చేపడుతున్నామని, ఇప్పటికే కొన్ని పూర్తయ్యాయని తెలిపారు. హైలే అద్దీస్ ఈద్గా వద్ద కాంపౌండ్ వాల్ పనులు పూర్తయ్యాయని, రహిమానియా ఈద్గా వద్ద బౌండరీ వాల్, రాక్ కటింగ్, బ్యూటిఫికేషన్ పనులు 75 శాతం పూర్తయ్యాయని వెల్లడించారు.
జామియా మసీదు వద్ద అండర్‌గ్రౌండ్, సెల్లార్ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభమవుతాయని, మదీనా మసీదు వద్ద ఎక్స్‌టెన్షన్, అదనపు గదుల నిర్మాణానికి ఎస్టిమేషన్లు సిద్ధమయ్యాయని చెప్పారు. తన పదవీకాలంలో మంజూరైన ప్రతి పనిని పూర్తి చేసే బాధ్యత తీసుకుంటానని స్పష్టం చేశారు.
మైనారిటీ ప్రార్థనా స్థలాల అభివృద్ధికి అవసరమైన చర్యలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా, దర్గా ప్రతినిధులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, అజ్మత్ అలీ, కార్పొరేటర్ సయ్యద్ మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

# పగటిపూట ఇళ్లను టార్గెట్ చేసిన దొంగ అరెస్ట్

- **ఏడు చోరీ కేసులు ఛేదించిన బిజినపల్లి పోలీసులు**
- **25.1 తులాల బంగారం, 182 తులాల వెండి స్వాధీనం**



**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, ఆగస్టు 21 (జనంసాక్షి):** పగటిపూట ఇళ్లను గుర్తించి తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడుతున్న నిందితుడిని బిజినపల్లి పోలీసులు అరెస్ట్ చేసి, అతని నుంచి భారీగా బంగారం, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడి అరెస్టుతో బిజినపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన పలు ఇళ్ల దొంగతనం కేసులు ఛేదించబడ్డాయి.
పోలీసుల వివరాల ప్రకారం బిజినపల్లి మండలం మమ్మాయిపల్లి గ్రామానికి చెందిన సముద్ర రాజియా (55) ఇంట్లో పగటిపూట చోరీ జరిగిన ఘటనపై బిజినపల్లి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. దర్యాప్తు చేపట్టిన పోలీసులు సీసీ కెమెరాలు, సాంకేతిక ఆధారాలు, అనుమానితుల కదలికలను పరిశీలించి శాయిన్‌పల్లి గ్రామానికి చెందిన కసరి శివకుమార్ (23)ను నిందితుడిగా గుర్తించారు. నిందితుడు పగటిపూట ఇళ్లలో ఎవరూ లేని సమయాన్ని గమనించి, తాళాలు పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించి బంగారం, వెండి ఆభరణాలు, నగదు తదితర విలువైన వస్తువులను అపహరించినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. విచారణలో బిజినపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లో గతంలో జరిగిన మరికొన్ని చోరీలకు కూడా నిందితుడే పాల్పడినట్లు గుర్తించారు. నిందితుడి నుంచి స్వాధీనం చేసుకున్న సొత్తులో బంగారం మొత్తం 25.1 తులాలు, వెండి మొత్తం 182 తులాలు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. వీటితో పాటు వివిధ కేసులకు సంబంధించిన నగదు, వెండి వస్తువులు, ఇతర ఆభరణాలను కూడా రికవరీ చేశారు. బిజినపల్లి పోలీస్‌స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నంబర్లు 211/2026, 349/2023, 92/2025, 248/2025, 217/2026, 218/2026, 219/2026 కేసుల్లో దొంగిలించిన ఆస్తిలో గణనీయమైన భాగాన్ని పోలీసులు రికవరీ చేశారు.
మొత్తం ఏడు కేసులను ఛేదించి బాధితులకు చెందిన సొత్తును తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. క్రైమ్ నంబర్ 211/2026లో బీఎన్ఎస్ సెక్షన్లు 331(4), 305 కింద కేసు నమోదు చేసి, నిందితుడిని కోర్టు ముందు హాజరుపరిచేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు.

**ప్రజలకు పోలీసుల సూచనలు...**
పగటిపూట ఇళ్లను ఖాళీగా ఉంచి బయటకు వెళ్లే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. ఇంట్లో విలువైన బంగారం, నగదు వంటి వస్తువులను బహిరంగంగా ఉంచకుండా భద్రపరచాలని, ఇంటి పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఇళ్లకు తప్పనిసరిగా నాణ్యమైన తాళాలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు, వీలైన చోట్ల సీసీ కెమెరాలు, సైరన్ అలారం వ్యవస్థలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇంటి యజమానులు బయటకు వెళ్లే సమయంలో ఇంటి ఖాళీ పరిస్థితిని ఇతరులకు తెలియకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాల కదలికలను గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.